తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 180 గురువారం 05 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

సదర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సదర్ వేడుకలు జరిగాయి
- సదర్ సమ్మేళనానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు
- సదర్ వేడుకలకు రూ.5 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు
- తెలంగాణలో అన్నీ రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, యాదవులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని స్పష్టం



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 04 :

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియం సదర్ వేడుకలతో సందడిగా మారింది. యాదవుల సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతను చాటిచెప్పేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో శ్రీకృష్ణ సదర్ సమితి సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి యాదవులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన దున్నరాజుల ప్రదర్శనలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఉత్తరప్రదేశ్ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌లు హాజరై సదర్ ఉత్సవాల ప్రత్యేకత, సంస్కృతి గొప్పతనం గురించి మాట్లాడారు.రాష్ట్ర ప్రజలందరికి రేవంత్ రెడ్డి సదర్ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ సమ్మేళనం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సదర్‌ను అధికారిక పండుగగా నిర్వహిస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు శాంతియుతంగా, సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. సదర్ సంబురాల ద్వారా - మిగతా 2 లో

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం



- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రయాణికురాలి దాడిలో గాయపడిన మహిళా కండక్టర్ ప్రవళిక మృతి
- మృతురాలి తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పొన్నం హామీ
- ఉస్మానియా మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి నివాళి అర్పించిన మంత్రి

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 04 :

ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన టీజీఎస్ఆర్టీసీ మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ఆర్టీసీ తరపున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా,ప్రవళిక - మిగతా 2 లో



పోలవరం-బనకచర్ల లింక్‌పై రేవంత్ సర్కార్ ద్వంద్వ వైఖరి

- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- నదీ జలాల వినియోగంపై ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని విమర్శ
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని సూచన

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 04 :

పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల - మిగతా 2 లో



మియాపూర్ భూములు అమ్మొద్దు, పేదలకు పంచివ్వండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మియాపూర్ 550 ఎకరాల భూమిని అమ్మవద్దన్న కేటీఆర్
- పేదలు, అమరవీరులు, ఉద్యమకారులకు కేటాయించాలని డిమాండ్
- ఏడాదిలో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా

2 లో..



ఇరాన్‌పై అణుదాడి జరిగితే భారత్‌కూ ముప్పు తప్పదా

- ఇరాన్‌లోని పిక్‌యాక్స్ పర్వతంపై అమెరికా గురి
- పాక్ మీదుగా భారత్‌కు రేడియేషన్ చేరే అవకాశం
- పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌కు ముప్పు ఉండొచ్చని అంచనా

2 లో..



అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు

- కేంద్రం కీలక నిర్ణయం
- నాలుగేళ్ల తర్వాత బయటకు వెళ్లాల్సిన 75 శాతం మందికి వెసులుబాటు
- పొడిగింపు తర్వాతా శాశ్వత సర్వీసుకు అవకాశం
- ప్రతిభ ఆధారంగా శాశ్వత నియామకాలు
- రాత పరీక్ష తర్వాతే శారీరక పరీక్ష.. నైపుణ్య ప్రూవపత్రాలు
- తొలి బ్యాచ్ సర్వీసు గడువు డిసెంబరులో ముగింపు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 04 :

అగ్నిపథ్ పథకం కింద సైన్యంలో చేరిన అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే ఉన్న నాలుగేళ్ల సర్వీసుకు అదనంగా మరో రెండేళ్లు పొడిగించాలని నిర్ణయించింది. తొలి బ్యాచ్ అగ్నివీరుల పదవీకాలం ముగియనున్న తరుణంలో ఈ - మిగతా 2 లో

భూమి వైపు దూసుకొస్తున్న నాసా స్పేస్ టెలిస్కోప్ శకలాలు

- భారత్‌లోనూ శకలాలు పడే అవకాశం!
- భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించనున్న నాసా స్విఫ్ట్ టెలిస్కోప్
- 2004లో ప్రయోగించిన అబ్జర్వేటరీకి 22 ఏళ్ల చరిత్ర
- 2,000కు పైగా గామా కిరణాల విస్ఫోటనాలను గుర్తించిన టెలిస్కోప్
- శకలాలు పడే పరిధిలో దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు
- చాలా భాగం వాతావరణంలోనే కాలిపోతుందని అంచనా



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 04 :

దాదాపు 22 ఏళ్లుగా అంతరిక్ష రహస్యాలను ఛేదించిన నాసా స్పేస్ టెలిస్కోప్ 'నీల్ గెహ్రెల్స్ స్విఫ్ట్ అబ్జర్వేటరీ' భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించేందుకు సిద్ధమైంది. దాని కక్ష్యను పెంచి మరికొంతకాలం సేవలు అందించేలా చేసేందుకు చేపట్టిన ప్రయత్నం విఫలమవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. టెలిస్కోప్‌లోని అధిక భాగం వాతావరణంలోకి ప్రవేశించే సమయంలోనే కాలిపోతుందని అంచనా వేస్తున్నారు. అయితే, కొన్ని భాగాలు మాత్రం శకలాల రూపంలో భూమిని - మిగతా 2 లో




23న ఏపీలో మేయర్, ఛైర్‌పర్సన్‌ల ప్రమాణ స్వీకారం

- అధికారికంగా తేదీని ఖరారు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలకు కొత్త పాలకవర్గాలు
- డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికపై ఇంకా స్పష్టత రాని వైనం
- ప్రత్యక్ష ఎన్నికల నేపథ్యంలో కొత్త నిబంధనలు జారీ చేయనున్న ఎస్ఈసీ

2 లో..

నేడే ఆంధ్రప్రదేశ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు



- రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్
- షెడ్యూల్ ప్రకారమే పరిషత్ ఎన్నికల పోలింగ్
- కలెక్టర్లతో సమీక్ష అనంతరం స్పష్టతనిచ్చిన ఎస్ఈసీ
- చాలా జిల్లాల్లో వర్షాలు తగ్గాయని మెజారిటీ అధికారుల నివేదిక

తొలివార్త,అమరావతి, నవంబర్ 04 :

ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేడు పోలింగ్ యథావిధిగా జరుగుతుందని రాష్ట్ర - మిగతా 2 లో



సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్


- తుపాన్ల నష్టంపై ఆరా
- వరుస తుపాన్ల నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ
- రాష్ట్రానికి జరిగిన నష్టం, రైతుల ఇబ్బందులను ప్రధానికి వివరించిన ముఖ్యమంత్రి

తొలివార్త,అమరావతి, నవంబర్ 04 :

వరుస తుపాన్లతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలుస్తామని కేంద్రం భరోసా ఇచ్చింది. వారం రోజుల వ్యవధిలో 'అర్నబ్', 'మురసు' తుపాన్లు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ - మిగతా 2 లో

తుపాన్లతో నష్టపోయిన రాష్ట్రానికి తక్షణ సాయం అందించండి

- కేంద్రంతో సీఎం చంద్రబాబు
- అర్నబ్, మురసు తుపాన్లతో రాష్ట్రానికి భారీ నష్టం
- రెండు తుపాన్ల నష్టంపై కేంద్రానికి వేర్వేరుగా లేఖలు
- అర్నబ్ తుపానుతో రూ.4,563 కోట్ల నష్టం, మురసు తుపాను ప్రభావంతో రూ.343 కోట్ల ఆస్తి నష్టం
- 16 జిల్లాల్లో 3 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతీత
- కొలంబో పోర్టులో నిలిచిన 150కి పైగా మిర్చి కంటెయినర్లు
- మిర్చి ఎగుమతులకు అడ్డంకులు తొలగించాలని కేంద్రానికి విజ్ఞప్తి



తొలివార్త,అమరావతి, నవంబర్ 04 :

అర్నబ్, మురసు తుపాన్లతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నారు. రైతులకు తక్షణ సాయం అందించడంతో పాటు దెబ్బతిన్న పంటలకు పరిహారం వచ్చేలా కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతున్నారు. రైతుల కష్టాలు, నష్టాలపై కేంద్రానికి వరుసగా లేఖలు రాయడంతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఇప్పటికే నాలుగుసార్లు మాట్లాడి కేంద్ర బృందాలను రాష్ట్రానికి రప్పించారు. అర్నబ్ తుపాన్‌తో రాష్ట్రానికి రూ.4,563 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదిక పంపిన ప్రభుత్వం 781 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని వెల్లడించింది.16 జిల్లాల్లో 3 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలు, 13.6 వేల హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని, 29 వేల విద్యుత్ స్తంభాలు, 7,981 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ధ్వంసమయ్యాయని నివేదికలో పేర్కొంది. తక్షణ ఉపశమనం కోసం రూ.4,563 కోట్లు మంజూరు చేయాలని సీఎం కేంద్రాన్ని కోరారు. మురసు తుపాన్ కారణంగా ఏడు జిల్లాల్లో 465 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని మరో లేఖలో వివరించారు. 50,473 హెక్టార్లలో వరి పంట, 1,985 హెక్టార్లలో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని, - మిగతా 2 లో

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com
గురువారం 05 - 11 - 2026

సంపాదకీయం

స్త్రీగాత్రం, పురుష పాకం

ఈ పాటను 1984లో నా మిత్రుడు పాడుతుండగా విని 'బాగుందే' అనుకునేవాడిని. 1970 ప్రాంతంలోనే 'మందులోడా ఓరి మాయలోడా! మామ రారా గోపి చిన్నవాడా' అంటూ జనాలు పాడుకునేవారు. దానిని 'మందలోడా, ఓరి మాయలోడా' అని కూడా పాడడం విన్నాను. 'మందలోడ అయితేనేం, మందులోడ అయితేనేం.. బాణీ అదే! ఆ రోజుల్లో బుడబుక్కల పాట (జముకుల పాట, బోనెల పాట), నక్కజంగాల పాట, సన్యాసమ్మ పాట, సితార పట్టుకుని సాతాని వైష్ణవులు పాడే పాటలు, తత్వాలు, హరికథలు, బుర్రకథలు, తూర్పు భాగవతం ఇలా నేను పుట్టి పెరిగిన కళింగాంధ్ర పల్లె రేయింబవళ్లు కిలకిలారావాల తోటలా ఉండేది.ఎక్కడెక్కడి నుంచో వచ్చిన నక్కలోళ్లు, ఈటీవాళ్లు, గారడీ వాళ్లు, గంగిరెద్దులోళ్లు, గంటసాయిబులు, కొమ్ముదాసరులు, కోయదొరలు, మందలోళ్లు, మల్లికార్జునులు తదితర జానపదులతో పల్లె కళకళలాడేది. వారికి వేసిన పిడికెడు బియ్యమే జానపద కళాప్రస్థానానికి ఇంధనం. గౌరీ పౌర్ణమి వస్తే, గౌరీ కల్యాణ ఉత్సవాలలో భాగంగా పులి వేషాలు, పగటి వేషాలతో, రాత్రిపూట కళాప్రదర్శనలతో కళింగాంధ్ర గ్రామాలు ఆనందభరితంగా సాగిపోయేవి.ఇలాంటి సందడి మధ్యనే పుట్టిన రెడ్డి విజయలక్ష్మి (రెడ్డోలి బొట్టి?) తన పరిస్థితులు కల్పించిన కష్టజీవితాన్ని సహజాతమైన గానంతో మైమరపిస్తూ, లక్షలాది ప్రేక్షకులను ఉర్రూతలూగించడం ప్రారంభించింది. ఈ నేలలో అక్కడక్కడా ఖండఖండాలుగా పాడుకుంటున్న పాటల్ని సేకరించి, తన గానంతో వాటికి ప్రాణం పోసి, వేదికల మీద నాట్యం చేయించింది. సొంతంగా పాటలు రాసి, బాణీలు కట్టుకొని, పాడి జానపదులను ఆనందసంద్రంలో ఓలలాడించింది. పగలంతా చెమటోడ్చి శ్రమించిన కర్షకులు, రైతుకూలీలు ఈమె ప్రదర్శనకు ఈలలు, చప్పట్లు, వన్స్ మోర్లతో నీరాజనం పట్టేవారు. వజ్రాలను వెలికితీసి సానబెట్టగల నిపుణి గరివిడి లక్ష్మి. ఆమె సేకరించి సజీవంగా నిలిపిన జానపద గేయాల కంటే, ఇంకా మిగిలిపోయిన ఉలాల పాటలు, ఉయ్యాల పాటలు, దంపుడు పాటలు వేలాదిగా ఉన్నాయి. శ్రామిక జనం ఉన్నన్నాళ్లూ మా నేలలో పాటలు ప్రవహిస్తూనే ఉంటాయి.ఈ యమ్మి గొంతెత్తి పాడితే అప్పటికే పద్యనాటక రంగంలో బాలగంధర్వుడిగా బిరుదు పొంది, గానంలో శిఖరాయమానుడైన షణ్ముఖి ఆంజనేయరాజు పద్యాలాపన దిగదుడుపై పోయేది. ఇకపై 'పద్యానికి విరామం, పాటకు పట్టాభిషేకం' అంటూ రాజుగారు ఆమెను ఆశీర్వదించారంటేనే ఆమె గాత్ర స్థాయి ఎంతో ఊహించవచ్చు. 'స్త్రీగాత్రం, పురుష పాకం' అని పెద్దలు ఊరకనే చెప్పలేదు. గాత్రంతో పాటు వేదికపై ఈమె చేస్తున్న నాట్య చాలనం, ఆయా విద్యలలో 'మేమే ఉన్నతులం' అనుకుంటున్న కళాకారులకు కూడా అందని విద్య. 'నేనే తెల్లవార్లూ పాడి, ఆడేదాన్ని' అని ఆమె చెప్పుకోవటంలో స్వోత్కర్ష ఇసుమంతైనా లేదు. అప్పటి ఈమె బుర్రకథల వీడియోలే సాక్ష్యాలు. అందుచేతనే షావుకారు జానకిలా, రెడ్డి విజయలక్ష్మి 'గరివిడి లక్ష్మి' అయింది. కళింగాంధ్రులు పాటకు చెవి కోసుకునే రకం. డి.వి సుబ్బారావును కూడా అందుకే ఆరాధించేవారు. ఇలా ప్రారంభమైన ప్రవాహం కళింగాంధ్రను ముంచి, ఆంధ్ర అంతటా వ్యాపించి, బరంపురం వరకూ సాగింది.ఇంత ఉధృతంగా సాగుతున్న జానపదకళ మీద పండితుల పెదవి విరుపులు ఎదురుదాడి చేస్తూనే ఉండేవి. 'మకరధ్వజుని కొంప ఒక చెంప కనిపింప, చీరగట్టిన దయా చిగురుబోడి' అంటూ పద్యాలు చదువుకొని ఆనందించే, కళింగాంధ్ర పండితులూ, శిష్టులూ గరివిడి లక్ష్మివి బూతు పాటలనేవారు. బూతే ప్రకృతికి మూలమని తెలిసి కూడా! వామపక్షవాదులు, అభ్యుదయవాదులూ తక్కువేం తినలేదు. ఆమెకు వర్గ చైతన్యం లేదని వదిలేశారు. ఈమె చేయిపట్టి వర్గచైతన్యం కలిగించి ఉంటే ఆమె కథను ఇంకోలా రాసుకొనేవాళ్లం. వంగపండుకు ముందో వెనకో ఇంకా పాడుతూనే ఉండేది. నాజర్ బుర్రకథను సినిమాల్లో పెట్టినట్టే సందర్భానుసారంగా ఈమె బుర్రకథనూ పెట్టి ఉంటే ఆ సినిమా ఘనంగా ఆడేది, ఈమెకు మరింత కీర్తి దక్కేది. గద్దర్, వంగపండు, గోరటి ఇలా ఎంతోమంది తెలుగునాట పల్లెలో పుట్టి, చదువుకొని, పట్టణాలకు ఎదిగి పెద్ద పెద్ద స్థాయిలను, స్థానాలను అందుకున్నారు. వారికి, వారితో పాటు ఎంతోమంది కళాకారులకు ఎన్నెన్నో బిరుదులు, సన్మానాలు, అవార్డులు, పదవులు అందాయి. చదువులేని ఈ పల్లెటూరి పేదపిల్లకు, ఒంటరి మహిళకు ఎవరు ఇప్పిస్తారు అవార్డులన్నీ? అయినా మహానటి సావిత్రి తర్వాత అంతకుమించిన ఒక బయోపిక్ తాను జీవించి ఉండగానే చూడగలగడం గరివిడి లక్ష్మి పొందిన ఘనత. అందుకు కళింగాంధ్ర గర్విస్తోంది. పేరులోనే కళింగాంధ్ర సంస్కృతిని నింపుకున్నవాడు జమ్ము గౌరినాయుడు. ఇక్కడి సంస్కృతిలో అంతరించిపోతున్న పేరు. మట్టిలో పుట్టి పెరిగిన పేద కళాకారిణి జీవితాన్ని చలన చిత్ర రంగానికి ఎక్కించి, ఇక్కడి యాసను, మాండలికాన్ని చివరంటా కొనసాగించి, కళింగాంధ్ర తత్వాన్ని తెలుగునేలలో రెపరెపలాడించినవాడు. గరివిడి లక్ష్మి బుర్రకథకు అప్పటి యువత ఎలా ఉర్రూతలూగారో, అలాగే నేడు సినిమాహాల్లో యువతీ యువకులు ఉర్రూతలూగుతూ చేసే నృత్యహేల అద్భుత సందర్భం.

తుపాన్లతో నష్టపోయిన రాష్ట్రానికి తక్షణ సాయం అందించండి

మొదటిపేజీ తరువాయి - ప్రాథమికంగా రూ.343 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని వెల్లడించారు. రెండు తుపాన్లతో నష్టపోయిన రైతులకు తక్షణ తాత్కాలిక సాయం ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు.మరోవైపు శ్రీలంకలోని కొలంబో పోర్టులో నిలిచిపోయిన మిర్చి ఎగుమతులపైనా చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. చైనా, బంగ్లాదేశ్, ఇండోనేసియా, థాయ్‌లాండ్, సింగపూర్ తదితర దేశాలకు వెళ్లాల్సిన 150కి పైగా మిర్చి కంటెయినర్లు తేమ శాతం పరిమితి కారణంగా పోర్టులోనే నిలిచిపోయాయని తెలిపారు. సుమారు రూ.60 కోట్ల విలువైన సరకు నిలిచిపోవడంతో రైతులు, ఎగుమతిదారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ జోక్యం చేసుకుని ఆయా దేశాలతో సంప్రదింపులు జరిపి కంటెయినర్ల ఎగుమతికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

నేడే ఏపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి - ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఈరోజు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎస్ఈసీ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.'మురసు' తుపాను కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎన్నికలు వాయిదా పడతాయనే ప్రచారం జరిగింది. పోలింగ్ నిర్వహణకు పరిస్థితులు అనుకూలంగా లేవని కొందరు కలెక్టర్లు కూడా నివేదించడంతో, దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఎస్ఈసీ సమీక్ష చేపట్టింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా... వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా తీశారు.చాలా జిల్లాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, పోలింగ్ నిర్వహణకు పెద్దగా ఇబ్బందులు లేవని మెజారిటీ కలెక్టర్లు ఎస్ఈసీకి నివేదించారు. ఒకటి రెండు చోట్ల మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్‌కు అనుకూల వాతావరణమే ఉందని నిర్ధారించుకున్న ఎస్ఈసీ... ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో నవంబర్ 5న పోలింగ్, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు జరగనుంది.

పోలవరం-బనకచర్ల లింక్‌పై రేవంత్ సర్కార్ ద్వంద్వ వైఖరి

మొదటిపేజీ తరువాయి - కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదీ జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని, ఈ విషయం ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాలతో మరోసారి బహిర్గతమైందని ఆమె విమర్శించారు.ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో రాష్ట్ర అధికారులు గోదావరి - కావేరి నదుల అనుసంధానాన్ని సమ్మక్క సాగర్ నుంచి చేపట్టాలని కోరుతుంటే... మరోవైపు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సమ్మతి తెలపడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కవిత ఆరోపించారు.ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని, 2024లోనే తెలంగాణ జాగృతి తరఫున తాము దీనిని వ్యతిరేకించామని గుర్తుచేశారు. "రాష్ట్రానికి హక్కుగా దక్కాల్సిన 250 టీఎంసీల గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు 'గురుదక్షిణ'గా చెల్లించుకుంటున్నారు" అని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదంతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకెళ్లేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తోందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని కవిత హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై కేంద్రం జరిపే అన్ని సంప్రదింపుల నుంచి తెలంగాణ తక్షణమే వైదొలగాలని, ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వెంటనే లేఖ రాయాలని ఆమె డిమాండ్ చేశారు.

మియాపూర్ భూములు అమ్మొద్దు, పేదలకు పంచివ్వండి

మొదటిపేజీ తరువాయి - మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమి వస్తే అమ్మేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆ భూములను అమ్మి సొమ్ము చేసుకోవాలని చూడకుండా, పేదలు, అమరవీరులు, ఉద్యమకారులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఈరోజు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... "మియాపూర్‌లోని 550 ఎకరాల్లో 200 ఎకరాలు పేదల ఇళ్లకు, 100 ఎకరాలు అమరవీరులకు, మరో 100 ఎకరాలు ఉద్యమకారులకు కేటాయించండి. మిగిలిన భూమిలో పాఠశాలలు, కాలేజీలు కడితే మనస్ఫూర్తిగా స్వాగతిస్తాం" అని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఏడాదిలోపే కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఈ భూముల వ్యవహారాలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చే చిత్తశుద్ధి ఉందా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఎక్కడో 80 కిలోమీటర్ల దూరంలోని ఎర్రవెల్లిలో కాకుండా, హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న మియాపూర్‌లోనే అమరవీరులకు ఇళ్లు కట్టివ్వాలని సవాల్ విసిరారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో జరుగుతున్న స్కాంలో భాగస్వాములైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పారిశ్రామికవేత్తలను ఆయన హెచ్చరించారు.

సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫోన్ చేసి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుపాన్ల ప్రభావం, వాటి వల్ల జరిగిన నష్టం గురించి చంద్రబాబు ప్రధానికి వివరించారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల రంగాల్లోనూ భారీ నష్టం వాటిల్లిందని, రాష్ట్రాన్ని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తగిన సహాయం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను ప్రశంసించారు. నిరంతర అప్రమత్తతతో తుపాను సవాళ్లను సమర్థంగా ఎదుర్కొన్నారని చంద్రబాబును అభినందించారు.అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయడంతో పాటు ఫోన్‌లోనూ మాట్లాడారు. మంగళవారం ఒక్కరోజే రెండుసార్లు అమిత్ షాతో మాట్లాడిన చంద్రబాబు, ఒక తుపాను నుంచి కోలుకోకముందే మరో



తుపాను రావడం వల్ల పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారిందని వివరించారు. 'మురసు' తుపాను వల్ల రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.343.95 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇందులో సుమారు 94 శాతం నష్టం ఒక్క వ్యవసాయ రంగంలోనే జరిగిందని పేర్కొన్నారు.ఏడు జిల్లాల్లోని 465 గ్రామాల్లో 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, దీనివల్ల 69,828 మంది రైతులు నష్టపోయారని సీఎం వివరించారు. దెబ్బతిన్న పంటల్లో 45,900 హెక్టార్ల వరి పంట ఉందని, ఒక్క వ్యవసాయ రంగంలోనే ప్రాథమిక నష్టం రూ.324.22 కోట్లుగా ఉందని తెలిపారు. ముఖ్యంగా బాపట్ల, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉద్యాన పంటలతో సహా పంట నష్టం తీవ్రంగా ఉందని పేర్కొన్నారు.తుపాన్ల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ), రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్)లను అప్రమత్తం చేశామని చంద్రబాబు తెలిపారు. సహాయక చర్యల కోసం 11 ఎస్‌డీఆర్ఎఫ్, 13 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని, ప్రభావిత జిల్లాల్లో 480 పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా మార్చి, 12,230 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని కేంద్రానికి వివరించారు.

భూమి వైపు దూసుకొస్తున్న నాసా స్పేస్ టెలిస్కోప్ శకలాలు

మొదటిపేజీ తరువాయి - చేరే అవకాశం ఉంది.2004లో ప్రయోగించిన ఈ అబ్జర్వేటరీ విశ్వంలో అత్యంత శక్తిమంతమైన పేలుళ్లుగా భావించే గామా కిరణాల విస్ఫోటనాలను అధ్యయనం చేసేందుకు రూపొందించారు. తొలుత రెండేళ్లపాటు పనిచేసేలా దీన్ని రూపొందించినప్పటికీ, రెండు దశాబ్దాలకు పైగా సేవలందించింది. ఈ కాలంలో 2,000కు పైగా గామా కిరణాల విస్ఫోటనాలను గుర్తించి, వాటి సమాచారాన్ని శాస్త్రవేత్తలకు అందించింది. సూపర్‌నోవాలు, బ్లాక్‌హోల్స్, ఇతర ఖగోళ వస్తువుల అధ్యయనంలోనూ కీలక పాత్ర పోషించింది.సూర్యుడిపై పెరిగిన కార్యకలాపాల కారణంగా భూమి ఎగువ వాతావరణం విస్తరించింది. దీంతో కక్ష్యలో ఉన్న స్విఫ్ట్ టెలిస్కోప్‌పై వాతావరణ ఘర్షణ ప్రభావం పెరిగి, అది క్రమంగా కిందికి దిగడం ప్రారంభించింది. దాని కక్ష్యను పెంచేందుకు నాసా 'లింక్' అనే రోబోటిక్ అంతరిక్ష నౌకను పంపించింది. అయితే, ఆ నౌకలో తలెత్తిన నియంత్రణ సమస్యలతో టెలిస్కోప్‌ను పై కక్ష్యకు చేర్చే ప్రయత్నం విఫలమైంది.నాసా, అమెరికా అంతరిక్ష దళం అంచనాల ప్రకారం.. టెలిస్కోప్ భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే సమయం మారే అవకాశం ఉంది. దాని కక్ష్యను బట్టి శకలాలు పడే అవకాశం ఉన్న ప్రాంతం భూమధ్యరేఖకు ఉత్తర, దక్షిణ దిశల్లో 20.6 డిగ్రీల అక్షాంశాల మధ్య ఉంటుంది. ఈ పరిధిలో దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే, ఏ ప్రాంతంలో శకలాలు పడతాయన్నది ముందుగానే కచ్చితంగా చెప్పలేము. నాసా అంచనా ప్రకారం.. భూమిపై ఎవరికైనా హాని కలిగే ప్రమాదం చాలా తక్కువగా ఉంది. ఒకరికి హాని కలిగే అవకాశం సుమారు 2,100 మందిలో ఒకరికి మాత్రమే ఉంటుందని అంచనా వేసింది. శకలాలు సముద్రంలో పడే అవకాశమే ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ ప్రక్రియను నాసా, అమెరికా అంతరిక్ష దళం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి.

అగ్నివీరులకు మరో రెండేళ్లు సర్వీసు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి - పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ నిర్ణయం ప్రకారం, నాలుగేళ్ల సేవ తర్వాత సాధారణ విధానంలో శాశ్వత సైనికులుగా ఎంపిక కాని మిగిలిన 75 శాతం అగ్నివీరులకు మరో రెండేళ్లు పనిచేసే అవకాశం లభించనుంది. ఈ పొడిగించిన సేవ పూర్తయ్యాక కూడా ప్రతిభ ఆధారంగా సాధారణ సైనిక విభాగంలో చేరేందుకు అవకాశం కల్పిస్తామని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి వెల్లడించారు.అగ్నిపథ్ పథకం 2022లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ పథకం కింద సైన్యం, నౌకాదళం, వాయుసేనల్లో నాలుగేళ్ల కాలానికి నియామకాలు చేపడుతున్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత ప్రతి బ్యాచ్‌లో గరిష్ఠంగా 25 శాతం మందిని ప్రతిభ, సైనిక దళాల అవసరాల ఆధారంగా సాధారణ సర్వీసులో కొనసాగించే అవకాశం ఉంది. మిగిలినవారు విధుల నుంచి వైదొలగాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో వారికి అదనపు సేవా అవకాశం లభించనుంది.నియామక ప్రక్రియలోనూ మార్పులు ప్రకటించారు. ఇకపై శారీరక పరీక్షకు ముందుగా రాత పరీక్ష నిర్వహించనున్నారు. సైన్యంలో పనిచేసిన సమయంలో అగ్నివీరులు పొందిన శిక్షణ, నైపుణ్యాలను గుర్తిస్తూ ధ్రువపత్రాలు కూడా అందించనున్నారు. తొలి బ్యాచ్‌లో సుమారు 18 వేల మంది అగ్నివీరుల నాలుగేళ్ల సర్వీసు గడువు 2026 డిసెంబరులో ముగియనుండటంతో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

23న ఏపీలో మేయర్, ఛైర్‌పర్సన్‌ల ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన పురపాలక ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని నూతనంగా ఎన్నికైన మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ముహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 23న వారు తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించనున్నారని ఎస్ఈసీ స్పష్టం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ప్రజలు నేరుగా తమ నగర సారథులను ఎన్నుకోవడంతో, గెలుపొందిన అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేసేందుకు ఎస్ఈసీ తేదీని ఖరారు చేస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో కొత్త పాలకవర్గాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం కానుంది.అయితే, డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నికపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ పదవుల ఎన్నికకు సంబంధించిన తేదీలు, విధివిధానాలపై ఎస్ఈసీ నుంచి ప్రత్యేకంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. గతంలో ఈ పదవులను పరోక్ష పద్ధతిలో కౌన్సిలర్లు ఎన్నుకునేవారు. అయితే, ఇప్పుడు మేయర్లు, ఛైర్‌పర్సన్ల ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరిగినందున, డిప్యూటీ పదవుల ఎన్నిక ప్రక్రియకు సంబంధించి ఎస్ఈసీ కొత్త మార్గదర్శకాలను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.నవంబరు 23న మేయర్లు, ఛైర్‌పర్సన్‌లు బాధ్యతలు చేపట్టినప్పటికీ, పూర్తిస్థాయి పాలకవర్గాల ఏర్పాటుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఎస్ఈసీ నుంచి తదుపరి ఆదేశాలు వెలువడిన తర్వాతే డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అప్పటివరకు ఈ అంశంపై ఉత్కంఠ కొనసాగనుంది.

కండక్టర్ ప్రవళిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం

మొదటిపేజీ తరువాయి - తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక మృతదేహానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవళిక



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం వద్ద అక్టోబర్ 25న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. టికెట్ డబ్బుల చిల్లర విషయమై ప్రయాణికురాలు మౌనికతో జరిగిన గొడవలో... ప్రవళికను కదులుతున్న బస్సు నుంచి కిందకు తోసేయడంతో ఆమె వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. పది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆమె కన్నుమూశారు. ఈ ఘటనపై ఇప్పటికే నిందితురాలైన ప్రయాణికురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఇరాన్‌పై అణుదాడి జరిగితే భారత్‌కూ ముప్పు తప్పదా?

మొదటిపేజీ తరువాయి - ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులకు దిగుతుందా? అదే జరిగితే అణ్వాయుధాన్ని ప్రయోగిస్తుందా? ఇప్పుడు అంతర్జాతీయంగా ఈ ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. ఇరాన్‌లోని పిక్‌యాక్స్ పర్వతంపై అణుదాడి జరిగే అవకాశం ఉందంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దాడి జరిగితే వెలువడే రేడియేషన్ పాకిస్థాన్ మీదుగా వాయవ్య భారతదేశానికీ చేరే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇది పూర్తిగా వాతావరణ పరిస్థితులు, పేలుడు తీవ్రతపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఇరాన్‌లోని నటాంజ్ అణు కేంద్రానికి సమీపంలో పిక్‌యాక్స్ పర్వతం ఉంది. ఈ పర్వతం లోపల భూమికి సుమారు 100 మీటర్ల లోతులో భారీ సొరంగాల సముదాయం ఉన్నట్లు అంచనా. ఇక్కడ ఇరాన్ అణు శుద్ధి కార్యక్రమానికి సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నాయనే అనుమానాలున్నాయి. ఈ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకోవాల్సి రావొచ్చని ట్రంప్ గతంలో పలుమార్లు వ్యాఖ్యానించారు. తాజాగా కూడా అవసరమైతే గంటలోపే దాడి చేయగలమని పేర్కొన్నారు.అమెరికా మాజీ ఫాక్స్ న్యూస్ వ్యాఖ్యాత టక్కర్ కార్ల్‌సన్ ఈ అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఒత్తిడితో ట్రంప్ ఇరాన్‌పై అణుదాడికి సిద్ధమవుతున్నారని ఆరోపించారు. నవంబర్ 7లోగా దీనిపై నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొన్నారు. అయితే ఈ వాదనలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూపలేదు. అమెరికా ప్రభుత్వం కూడా అణుదాడికి సిద్ధమవుతున్నట్లు అధికారికంగా ప్రకటించలేదు. గతంలో అణ్వాయుధాల ప్రయోగం అవసరం లేదని ట్రంప్ స్వయంగా చెప్పారు.పిక్‌యాక్స్ పర్వతంపై అణు పేలుడు జరిగితే వెలువడే రేడియోధార్మిక పదార్థాలు గాలి దిశను బట్టి పాకిస్థాన్, వాయవ్య భారతదేశం వైపు ప్రయాణించే అవకాశం ఉందని రక్షణ నిపుణుడు సందీప్ ఉన్నితన్ వివరించారు. పంజాబ్, రాజస్థాన్, జమ్మూకశ్మీర్, గుజరాత్ ప్రాంతాలకు తక్కువ మోతాదులో రేడియేషన్ చేరవచ్చని ఓ అంచనా సూచించింది. అయితే దూరం పెరిగేకొద్దీ దాని తీవ్రత తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. వర్షాలు పడే ప్రాంతాల్లో రేడియోధార్మిక కణాలు స్థానికంగా ఎక్కువగా పేరుకుపోయే ప్రమాదం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.అణుదాడి జరిగితే దాని ప్రభావం ఇరాన్‌కే పరిమితం కాదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంతో పాటు ఇతర దేశాలపైనా ప్రభావం పడవచ్చు. అణుదాడి అంతర్జాతీయంగా తీవ్ర పరిణా మాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఇదంతా సాధ్యాసాధ్యాలపై జరుగుతున్న చర్చ మాత్రమే. అమెరికా అణుదాడికి నిర్ణయం తీసుకున్నట్లు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

సదర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవం

మొదటిపేజీ తరువాయి - యాదవులు పండుగ నిర్వహించుకుంటారని తెలిపారు. సదర్ వేడుకలకు రూ.5 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు.సదర్ అంటే తెలంగాణ ఆత్మగౌరవమని, ఇది ఓ అద్భుతమైన కార్యక్రమమని సీఎం కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పండుగలాగా జరుపుతున్నామని, తమ ప్రభుత్వం వచ్చాక యాదవులను అన్ని విధాలుగా గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో అన్నీ రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, యాదవులకు సముచిత స్థానం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తన చుట్టూ ఎప్పుడూ యాదవులు ఉంటారని, మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసుకొని సదర్ వేడుకకు హాజరయ్యానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నగరంలో శాంతి భద్రతలు కాపాడుతూ, అందరిని ఒక తాటిపై ఉంచామని స్పష్టం చేశారు."మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్‌రోడ్డు, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రోరైల్ విస్తరణ ఇవన్నీ కార్యక్రమాలు ముందుకు వెళ్లాలి. ఈ హైదరాబాద్ నగరం గ్లోబల్ నగరంగా ఎదగాలంటే ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ జరగాలి. ఇవన్నీ జరగటానికి మీ అందరీ సహకారం ఈ ప్రభుత్వానికి ఉండాలి" - రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎంసదర్ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయానికి పశుసంపద ఎంతో కీలకమని పశుసంపద అభివృద్ధి ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సదర్ ద్వారా యాదవ సంస్కృతి ప్రపంచానికి చాటడమే కాదు, ఆర్థిక వ్యవస్థలో వారు భాగస్వామ్యం అవ్వాలని ఆకాంక్షించారు.యాదవ సమాజ ఐక్యత దేశవ్యాప్తంగా విస్తరించాలని బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ ఆకాంక్షించారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోరాడతామని స్పష్టం చేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో ఈ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకమని ఉత్తరప్రదేశ్ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ అన్నారు. బలహీన వర్గాల ప్రజలంతా ఐకమత్యంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

కరవు కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించండి

కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ రంగం కుదేలైన నేపథ్యంలో, రైతులను, ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో కరవు తీవ్రతను అంచనా వేసేందుకు పర్యటించిన కేంద్ర అంతర మంత్రిత్వ శాఖల బృందం (ఐఎంసీటీ) బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న ఉపశమన చర్యలను సీఎం వారికి సమగ్రంగా వివరించారు.రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను కేంద్ర బృందానికి వివరిస్తూ, "ఒకవైపు తీరప్రాంతం తుఫాన్లతో నష్టపోతుంటే, మరోవైపు రాయలసీమ, ఇతర ప్రాంతాలు ఎల్ నినో ప్రభావంతో తీవ్ర కరవు కోరల్లో చిక్కుకున్నాయి" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సాధారణం కంటే అత్యంత తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని, సాగునీటితో పాటు తాగునీరు, పశు గ్రాసానికి కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.



దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతంగా అనంతపురం జిల్లా నిలిచిన విషయాన్ని ఆయన బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 412 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించామని, పంట నష్టాలపై పూర్తిస్థాయి అంచనాలతో వారం రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కరవు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ఉపాధిని, వ్యవసాయాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి క్షేత్రస్థాయిలో మానవ వనరుల అవసరం ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో 'వీబీ జీ రామ్ జీ' పథకం కింద పనిదినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. ఈ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానించడం ద్వారా రైతులకు కూలీల కొరత తీరడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు.కరవు కారణంగా రైతుల ఆదాయం పూర్తిగా పడిపోయిందని, గతంలో తీవ్ర కరవు వచ్చినప్పుడు రాయలసీమలో పది ఎకరాల రైతులకు కూడా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకున్నామని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన కరవు బాధిత కుటుంబాలకు 'డ్రాట్ కార్డులు' జారీ చేసే అంశాన్ని పరిశీలించి, కేంద్ర సహకారంతో నిత్యావసరాలను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు, రైతుల వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు కేంద్రం తోడ్పాటునందించాలని కోరారు.

ఆర్మూర్ ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు

గటడి ఆనంద్ కార్యదర్శి డీకే రాజేష్



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, నవంబర్ 04 (తొలివార్త): ఆర్మూర్ పట్టణంలో ని పిప్రి రోడ్డు శివారులో గల క్షత్రియ సమాజ్ కు సంబంధించిన స్మశాన వాటికలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని క్షత్రియ సమాజ్ అధ్యక్ష గటడి ఆనంద్, కార్యదర్శి డికె రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధ్యక్షులు గటడి ఆనంద్ పరిశీలించారు. రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఇరవై ఏళ్లుగా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని నూతన కార్యవర్గం ఏర్పాటయ్యాక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మా కార్యవర్గ సభ్యుల సహకారంతో క్షత్రియుల అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు డీకే శ్రీహరి, గటడి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం చైర్మన్ కూచిపూడి బాబును పరామర్శించిన

ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 4(తొలి వార్త) మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు మోకాలి చికిత్స చేయించుకుని, వైద్యుల సూచన మేరకు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు బుధవారం కూచిపూడి బాబు నివాసానికి,వెళ్లి,పరామర్శించారు.ఈ సందర్భంగా బాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెబుతూ,ఎల్లప్పుడూ అండగా,ఉంటానని, భరోసా, కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సీనియర్ నాయకులు జీవి, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు పొడుతూరి రవి, ముఖ్య నాయకులు మధు, మహిళా నాయకులు కుంచపు పద్మ, యువజన నాయకులు పొడుతూరి నానాజీ, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంద్రాలబోడు గ్రామ అభివృద్ధి పనులు పై సమావేశం లో

సర్పంచ్ తెల్లం నాగమణి



భద్రాద్రి జిల్లా నవంబర్ 4(తొలి వార్త) అశ్వాపురం మండల పరిధిలోని సంద్రాల బోడు గ్రామపంచాయతీలో సర్పంచ్ తెల్లం నాగమణి అధ్యక్షతన గ్రామంలో అభివృద్ధి పనులపై వార్డు సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలో వివిధ సమస్యలు, మౌలిక సదుపాయాలు, గ్రామంలో పారిశుద్ధ్యం, ప్రజలకు త్రాగు నీటి సరఫరా,ఇల్లు లేని వారికి నిరుపేదల్ని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సమావేశంలో సూచించారు.ఈ,కార్యక్రమంలో, గ్రామపంచాయతీ సెక్రెటరీ, రమేష్ ఉప సర్పంచ్ కొండ్రు విజయ కుమారి, వార్డు సభ్యులు, కుంజ వీరభద్రం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దివిస్ సేవలు అభినందనీయం

8వ వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్య





చౌటుప్పల్, నవంబర్ 04 (తొలివార్త): చౌటుప్పల్ మండలంలో విద్యాభివృద్ధికి"దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్"వారు చేస్తున్న సేవలు అభినందనీయమని 8వ వార్డ్ కౌన్సిలర్ బద్రి గాలయ్య అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్య ఆధ్వర్యంలో బుధవారం లక్కారంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో చదువుకునే విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్,డాక్టర్ నరేష్ మరియు డాక్టర్ సౌజన్య ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులను అందజేశారు.అదే విధంగా సుమారు 650 మంది విద్యార్థులకు రూ.3,62,400 విలువ గల నోట్ పుస్తకాలను 8వ వార్డు కౌన్సిలర్ గాలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ స్వరూప రాణి,ఉపాధ్యాయులు,దివీస్ సంస్థ ప్రతినిధులు బి.గోపి,జి.వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొన్న

మండల కాంగ్రెస్ శ్రేణులు



బూర్గంపహాడ్ నవంబర్ 4 (తొలి వార్త) నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో ఆన్లైన్ లో ఫారం-18 ద్వారా" తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,మన ఓటుహక్కును'మనం వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరు జాబితాలో మన పేరు నమోదై ఉండేలా చూసుకోవాలని, పట్టభద్రులు ప్రతిఒక్కరూ 'ప్రజాస్వామ్యంలోత మవంతు, బాధ్యతగా ఓటరు నమోదులో పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని, పిలుపునిస్తూ బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో.. పార్టీ సీనియర్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధుల సమన్వయంతో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పట్టభద్రులైన పలువురు విద్యార్థులను, ఉద్యోగస్థులను అర్హులైన పట్టభద్రుల ఓటర్లను కలుస్తూ,ఓటు,నమోదుప్రక్రియలో భాగస్వామ్యంచేస్తున్న మండల కాంగ్రెస్ శ్రేణులు

ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన

ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 4(తొలి వార్త) మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి పట్ల పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.ప్రవళిక మృతి తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొంటూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఆమె కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

మురసు తుఫాన్ తో భారీగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేలా పంట నష్టాన్ని అంచనా వేయాలి

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల





భద్రాద్రి జిల్లా నవంబర్ 4(తొలి వార్త) జోరు వర్షంలోనే పాల్వంచ మండలంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విస్తృత పర్యటన రైతులు, వ్యవసాయ శాఖాధికారులతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కొత్వాల మురసు తుఫాన్ తీవ్ర తాకిడితో అకాల వర్షాలతో భారీగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేలా వ్యవసాయ శాఖాధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేకదించాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మురసు తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలతో పాల్వంచ మండలంలోని పలు గ్రామాల్లోని రైతుల పంటలు నీట మునిగి రైతాంగం భారీగా నష్టపోయింది. బుధవారం పాల్వంచ మండలంలోని దంతెలబోర బంద్రు గొండ, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం, నారాయణరావుపేట, నాగారం,జగన్నాధపురం గ్రామాల్లో వ్యవసాయ శాఖాధికారులతో కలిసి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా,పర్యటించారు.దంతెలబోర, బంద్రు గొండ గ్రామాల్లో ఎర్ర చెరువు, బసవారెడ్డి చెరువు అలుగుపడి, వరి పంటలు మునిగి ఆ ప్రాంతమంతా జలమయమైంది.కొత్వాల అన్ని గ్రామాల్లో పర్యటించి, వ్యవసాయ శాఖాధికారులకు పంట నష్టాన్ని చూపించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులతో ఇబ్బంది పడుతున్న రైతాంగానికి ఈ తుఫాన్ తో మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా తయ్యారైందన్నారు. వ్యవసాయ శాఖాధికారులు వర్షాలు తగ్గిన వెంటనే గ్రామాల్లో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా,వేసి,ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. రైతాంగం, పాల్వంచ పట్టణ ప్రజలు మురుసు తుఫాన్ ప్రభావానికి, అప్రమత్తంగా ఉండాలని కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి పి.శంభోశంకర్, ఎ.ఇ.ఓ. సత్యం, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, నారాయణరావు పేట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, బూసి శీను తదితరులు పాల్గొన్నారు.

చింతిర్యాల రహదారిపై ప్రమాదకర గుంతలు మరోవైపు కారు చీకట్లు

ప్రజల ప్రాణాలతో చెలగాటమా అధికారులు స్పందించేది ఎప్పుడు?



భద్రాద్రి జిల్లా నవంబర్ 4(తొలి వార్త) అశ్వాపురం మండలంలోని చింతిర్యాల వెళ్లే ప్రధాన రహదారి, పై రాకపోకల సమస్యలతో అక్కడి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు రహదారి మొత్తం,పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,ఉన్నాయని, వాహనదారులకు గాని చుట్టుపక్క ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ప్రధాన రహదారి బురదతో పాటు గుంతలమయంగా మారి, అక్కడి గ్రామాల ప్రజలకు వాహనదారులకు, ప్రయాణానికి నరకప్రాయంగా మారిందని, మరోవైపు, రాత్రి కాల సమయంలో రహదారిపై ఉన్న కరెంటు స్తంభాలకు సరైన వీధి దీపాలు వెలిగేలా లేక కారు చీకట్లు, ప్రజలు రహదారిపై వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారిపై ఏర్పడిన భారీ గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారింది. వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. కొంతమంది ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. గ్రామపంచాయతీలలోని ప్రజలు ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారిపై వెలుతురు లేకపోవడంతో గుంతలు కనిపించక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై గ్రామీణ ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల కోసం వెళ్లే వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి పరిస్థితి ఇలాగే కొనసాగితే ఏ సమయంలోనైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన,వ్యక్తం,చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించాలి! సంబంధిత పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలో రహదారిని పరిశీలించి తక్షణమే గుంతలను పూడ్చి రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని, రహదారిపై ఉన్న కరెంటు స్తంభాలకు ప్రయాణిస్తున్న వారికి అవసరమైన వీధి దీపాలు వెలిగేలా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. శాశ్వత పరిష్కారంగా రహదారి అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు సురక్షితమైన రహదారి కల్పించడం ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల బాధ్యత. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలని చింతిర్యాల పంచాయతీ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు. మరి ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? ప్రజల రాకపోకలకు భద్రత కల్పించేందుకు రోడ్డు పనులు చేపట్టడం పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? వేచి చూడాలి!

45 రోజుల గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం

గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి





వలిగొండ, నవంబర్ 4 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా 45 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు సూచించారు. బుధవారం వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి, తహసీల్దార్ ఎ. దశరథ నాయక్, ఎంపీఓ వై. ప్రేమలత, ఆరూరు పీఏసీఎస్ చైర్మన్ సి. వెంకటరామ్ రెడ్డి, ఎంఈఓ ఎస్. భాస్కర్, ఏపీఓ పరశురాములు, పశువైద్యాధికారి అనిల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, పంచాయతీరాజ్ ఏఈఈ సందీప్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ శ్రీకీర్తి, మిషన్ భగీరథ ఏఈ సుమిత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. పరిజాతతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ పంచాయతీల్లో అమలు చేయాల్సిన ప్రాధాన్యతా పనులపై సర్పంచులకు వివరించారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సమస్యలను అధిగమించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రాధాన్యతలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ 45 రోజుల కార్యాచరణను విజయవంతం చేయాలని సమావేశంలో సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న ట్రినిటీ పాఠశాల యాజమాన్యం

విచారణకు కలెక్టర్ కు బాలల హక్కుల కమిషన్ ఆదేశాలు..!

ఫిట్ నెస్ లేని బస్సులు,రక్షణ గ్రిల్స్ లేకపోవడం,సిబిఎస్ఈ అనుమతులు లేవంటూ ఫిర్యాదు

ఎటిఆర్ ఇవ్వాలని ఆదేశం



TELANGANA STATE COMMISSION FOR PROTECTION OF CHILD RIGHTS
H.No.8-3-222, Vengalrao Nagar, Yousufguda, Hyderabad-38
Mail ID: tscpchyd@gmail.com, Office No. 040-29566122

From
Smt. C.Subhadra,
Secretary,
TGSCPCR, Hyderabad.

To
The Collector & District Magistrate,
Yadadri Bhuvanagiri district

Lr. No. 383/TGSCPCR/2026-02 Dt: 22.10.2026

Sir/Madam,

Sub: TGSCPCR, Hyderabad -Petition and RTI application received from Mr. M. Raghava Raod, No. 38, Muthyalamma Nagar, Choutuppal – ATR called for- reg.

Ref: 1. Petition and RTI application received from Mr. M. Raghava on 26.09.2026
2. Instructions of the Commission.

The Telangana State Commission for Protection of Child Rights is a statutory body constituted under the act of Parliament (Commissions for Protection of Child Rights Act, 2005) and mandated to ensure that all laws, policies, programs, administrative mechanisms and procedures of the governments are in consonance with the child rights perspective as enshrined in the Constitution of India and to monitor the implementation of the key acts - JJ Act, 2015, POCSO Act, 2012 and RTE Act, 2009.

The Commission has received a petition from Shri M. Raghava, expressing concern regarding alleged violations of educational rights, Municipal by-laws and safety regulations under Motor Vehicles Act in Trinity School, Choutuppal, Yadadri Bhuvanagiri district.[copy of the petition enclosed].

In this regard, the Commission directs the Collector and District Magistrate, Yadadri Bhuvanagiri district to enquire into the matter and furnish the Action Taken Report to the Commission at the earliest.

Yours faithfully,
Secretary,
TGSCPCR, Hyderabad

Copy to the District Educational Officer, Yadadri Bhuvanagiri
Copy to the Commissioner & Director of School Education Dept., Telangana
Copy to the Municipal Commissioner, Choutuppal Municipality
Copy to the Superintendent of Police, Yadadri Bhuvanagiri district
Copy to the petitioner

చౌటుప్పల్,నవంబర్04 (తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ హైస్కూల్ లో విద్యా,రవాణా మరియు విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటించడం లేదంటూ ముటుకులోజు రాఘవాచారి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో పాటు, చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు,రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ లకు విచారణ చేపట్టి,ఆరోపణలపై సమగ్రంగా పరిశీలన జరిపి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

ఫిర్యాదులో ప్రధాన అంశాలు:

1.విద్యార్థుల భద్రత కోసం ఏర్పాటు చేయాల్సిన రక్షణ గ్రిల్స్ ఏర్పాటు చేయకపోవడం. 2.ఫిట్ నెస్ లేని పాఠశాల బస్సులను నడుపుతున్నారనే ఆరోపణలు. 3.పాఠశాల బస్సుల్లో దివీస్ సిబ్బంది ప్రయాణిస్తున్నారనే ఫిర్యాదు 4.ఒకే రిజిస్ట్రేషన్ తో పలు ప్రాంతాల్లో పాఠశాల శాఖలను నిర్వహిస్తున్నారనే ఆరోపణ.5.అవసరమైన సిబిఎస్ఈ అనుమతులు లేకుండానే పాఠశాలను నిర్వహిస్తున్నారనే ఫిర్యాదు.

కమిషన్ లేఖ వివరాలు:

లేఖ నెం: ఎల్ఆర్. నెం.383/టీజీఎస్పీసీఆర్/2026-02


తేది:22.10.2026

ఈ విషయంపై విచారణ జరిపి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఎటిఆర్) ను కమిషన్ కు త్వరగా అందజేయాలని టీజీఎస్పీసిపిఆర్ ఆదేశించారు.విద్యార్థుల భద్రత,హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

సంస్థాన్ నారాయణపురం మండలంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అక్రమాలు

తహశీల్దార్ కు బిఆర్ఎస్వి ఫిర్యాదు

నకిలీ పత్రాలతో దరఖాస్తులు-విచారణ లేకుండానే ఆమోదిస్తున్నారని ఆరోపణ



Dt:04-11-2026

గౌరవనీయులైన నారాయణపురం మండల తహశీల్దార్ గారికి,
నారాయణపురం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా.

విషయం: ఎటువంటి విచారణ, భౌతీకరణ లేకుండా ఎం.ఎల్.సి (MLC) ఓటరు దరఖాస్తులను ఆమోదిస్తూ జరుగుతున్న అక్రమాలను నిరోధించవలసిందిగా విన్నపం - ప్రార్థన.

ఆర్యా,

నా పేరు నలపరాజు రమేష్, నేను భారత రాష్ట్ర సమితి (BRS) మునుగోడు నియోజవర్గ BRSV అధ్యక్షుడు. మన నారాయణపురం మండలంలో ప్రస్తుతం జరుగుతున్న ఎం.ఎల్.సి ఓటర్ల నమోదు ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కొందరు వ్యక్తులు ఎలాంటి అర్హత లేకపోయినప్పటికీ, నకిలీ పత్రాలతో మరియు తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎటువంటి సరైన విచారణ గానీ, పత్రాల ధృవీకరణ గానీ నిర్వహించకుండానే ఈ దరఖాస్తులను అధికారులు విచ్చలవిడిగా ఆమోదిస్తున్నారని తెలుస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఓటర్ల నమోదు ప్రక్రియలో ఇలాంటి మోసాలు జరగడం అత్యంత విచారకరం. కావున, మేము పైన పేర్కొన్నవి ఈ క్రింది చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము:

1. క్షేత్రస్థాయి అధికారులను (BLOs) ఆదేశించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి.
2. అర్హత లేని, తప్పుడు పత్రాలు సమర్పించిన వారి దరఖాస్తులను తక్షణమే తిరస్కరించాలి.
3. ఈ మోసాలకు మరియు నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

నిజమైన మరియు అర్హులైన ఓటర్లకు మాత్రమే ఎం.ఎల్.సి ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆశిస్తున్నాను.

ధన్యవాదాలు.

ఇట్లు,
నలపరాజు రమేష్,
మునుగోడు నియోజవర్గ BRSV
అధ్యక్షుడు.



సంస్థాన్ నారాయణపురం,నవంబర్04(తొలివార్త): మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్ నారాయణపురం మండలంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ ఆరోపించారు.బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల తహశీల్దార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రంలోని ముఖ్యాంశాలు:

నారాయణపురం మండలంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదులో ప్రత్యేకంగా అవకతవకలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.కొందరు వ్యక్తులు ఎలాంటి అర్హత లేకపోయినప్పటికీ,నకిలీ పత్రాలతో,తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.ఎటువంటి సరైన విచారణ గానీ,పత్రాల ధృవీకరణ గానీ లేకుండానే ఈ దరఖాస్తులను అధికారులు విచ్చలవిడిగా ఆమోదిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఓటరు నమోదు ప్రక్రియలో ఇలాంటి మోసాలు జరగడం అత్యంత విచారకరమన్నారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్:

1. క్షేత్రస్థాయి అధికారులను (బిఎల్వోలు) ఆదేశించి,ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి. 2. అర్హత లేని,తప్పుడు పత్రాలు సమర్పించిన వారి దరఖాస్తులను తక్షణమే తిరస్కరించాలి. 3. ఈ మోసాలకు మరియు నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి."నిజమైన మరియు అర్హులైన ఓటర్లకు మాత్రమే ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించి,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అని నలపరాజు రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు అడేపు సురేష్ కుమార్,తిరుమలేష్, గంగాదేవి స్వామి,గవ్వల సందీప్,తదితరులు పాల్గొన్నారు.

పరికి చెరువు చుట్టూ కంచె వేయడాన్ని స్వాగతిస్తున్నాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 04,తొలి వార్త ప్రతి నిధి. జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, గాజులరామారం, శ్రీనివాస్ నగర్ వరకు సుమారు 45 ఎకరాల్లో విస్తరించి ఉన్న పరికి చెరువును కాపాడాలని గత కొద్ది సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ మరియు కలిసి వచ్చిన ఇతర పార్టీల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని దానికి స్పందనగా గతంలో హైడ్రా కంచె వేస్తే అక్కడి కంచెను కూడా తొలగించి నిర్మాణాలు సాగుతున్నాయని తెలుసుకొని నేడు హైడ్రాధికారులు మరోసారి కంచి వేయడానికి రావడం హర్షించదగినదని నేడు సిపిఐ జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద అన్నారు. కానీ అక్కడ ఏర్పాటు అయినటువంటి కొన్ని ఇండ్లు గతంలో హైడ్రా కూల్చివేసినపటికి కబ్జాదారులు మరోసారి వాటిని నిర్మిస్తూ పక్క స్థలాలను కూడా సుమారు 20 నుంచి 30 లక్షలకు



అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారని ఇలా మోసపోయిన వారు గతంలో కొన్ని టీవీల ఎదురుగా కూడా చెప్పడం జరిగిందని అయినప్పటికీ అధికారులు దానిపైన క్షుణ్ణంగా పరిశీలించకపోవడం వల్లే కబ్జాదారులను శిక్షించకపోవడం వల్లే మళ్లీ ఇలాంటి కొత్త నిర్మాణాలు ఏర్పడుతున్నాయని ఇప్పటికైనా హైడ్రాధికారులు పట్టిష్టమైనటువంటి కంచెను ఏర్పాటు చేసి వాటిని తొలగించిన వారిని గుర్తించి శిక్షించాల్సిందిగా డిమాండ్ చేశారు. హైదరాబాదులో అనేక చెరువులను కాపాడి అందంగా తీర్చిదిద్దుతున్నటువంటి హైడ్రా పరికిచెరువును కూడా అందంగా తీర్చిదిద్దాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకపోవడం జగద్గిరిగుట్ట వాసులకు అనేక అనుమానాలకు దారితీస్తుందని ఆ అనుమానాలను నివృత్తి చేసేలా నేడు హైడ్రాధికారులు కంచెను వేయాలని తద్వారా భవిష్యత్ తరాలకు నీతి అవసరాలను తీర్చిదిద్దుతున్నట్టు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షులు బాబు యువజన సంఘం కార్యదర్శి కీర్తిలు పాల్గొన్నారు.

నేలపట్ల ఎస్సి సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ దురుసు ప్రవర్తన

ఆర్డిఓ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్వి నాయకులు

విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషించి,బెదిరించి దాడికి ప్రయత్నించాడని ఆరోపణ

వార్డెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్

చౌటుప్పల్,నవంబర్04(తొలివార్త): యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పట్ల హాస్టల్ వార్డెన్ సైదులు వ్యవహరిస్తున్న తీరుపై భారత రాష్ట్ర విద్యార్థి విభాగం(బిఆర్ఎస్వి) చౌటుప్పల్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ)కు వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రంలోని ఆరోపణలు:

విద్యార్థుల పట్ల వార్డెన్ దురుసుగా ప్రవర్తిస్తూ,అసభ్యకరమైన పదజాలంతో దూషించడం,వారిని భయభ్రాంతులకు గురిచేయడం,బెదిరింపులకు పాల్పడడం మరియు విద్యార్థులపై దాడికి ప్రయత్నించారనే ఆరోపణలు వెలుగులోకి రావడం తీవ్రంగా



ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు."విద్యార్థుల సంక్షేమం,భద్రత మరియు విద్యాభివృద్ధికి బాధ్యత వహించాల్సిన హాస్టల్ వార్డెన్,విద్యార్థులను భయాందోళనలకు గురిచేసే విధంగా వ్యవహరించడం ఏమాత్రం సమర్థనీయం కాదు.ముఖ్యంగా సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారు.అలాంటి విద్యార్థులకు ప్రేమ,ఆప్యాయత,గౌరవం మరియు భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.హాస్టల్ అనేది విద్యార్థులకు భద్రత కల్పించే నివాస స్థలం కావాలి కానీ,భయంతో జీవించే పరిస్థితి ఉండకూడదని వినతిపత్రంలో తెలిపారు.

బిఆర్ఎస్వి ప్రధాన డిమాండ్లు:

1. హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి. 2. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. 3. విద్యార్థులపై వేధింపులు,దాడులు జరగకుండా రక్షణ కల్పించాలి. 4. హాస్టల్ లో విద్యార్థులకు భయం లేని,గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలి.ఈ ఘటనను అధికారులు సాధారణ విషయంగా పరిగణించకుండా అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని,విద్యార్థుల నుంచి నేరుగా వివరాలు సేకరించి,సంబంధిత సాక్ష్యాధారాలను పరిశీలించి,నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బిఆర్ఎస్వి మండల నాయకులు గంగాదేవి శివ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్,ఎండి హత్తు, అశోక్,మీసాల సుమంత్,మెడకంటి విగ్నేష్,తన్నిరు నందివర్ధన్,దూడి గౌతమ్,తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ వ్యాపారంలో కరకాల సుదర్శన్ ఆదర్శప్రాయం

నూతన ఏజెంట్ల నియామకం, నూతన వ్యాపారంలో డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం

సుదర్శన్ గృహానికి విచ్చేసి ఘనంగా సన్మానించిన సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహు

భువనగిరి, నవంబర్ 4 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ భువనగిరి జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) వ్యాపారంలో కరకాల సుదర్శన్ సేవలు, విజయాలు ఇతర ఏజెంట్లకు ఆదర్శంగా నిలుస్తున్నాయని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహు అన్నారు. నూతన ఏజెంట్ల నియామకంతో పాటు నూతన వ్యాపారంలో భువనగిరి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన కరకాల సుదర్శన్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం ఎల్ఐసీ ఉన్నతస్థాయి అధికారులతో కలిసి భువనగిరిలోని కరకాల సుదర్శన్ నివాసానికి స్వయంగా విచ్చేసిన ప్రభాత్ కుమార్ సాహు, ఆయనను పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ (సీఎల్ఐఏ) కరకాల సుదర్శన్ నూతన ఏజెంట్ల నియామకంలో డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారని తెలిపారు. అదేవిధంగా 'సన్మాన యాత్ర' పోటీలో అత్యధిక నూతన వ్యాపారం సాధించి అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. అనంతరం సీఎల్ఐఏ మేనేజర్ స్వర్ణలత, భువనగిరి బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. బలరాం, ఏఓ కేశవ్, ఏబీఎం సుధాకర్ రావులతో కలిసి సుదర్శన్ నివాసంలో ఏర్పాటు చేసిన ఎల్ఐసీ పాలసీదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



కరకాల సుదర్శన్ నాయకత్వంలోని అచీవర్స్ ఫ్యామిలీ టీమ్‌కు చెందిన ఏజెంట్లు పొట్ట హేమలత జగన్, మీసాల లక్ష్మీ రాజయ్య, పులి అనిత సాయికుమార్‌తో పాటు పలువురు ఏజెంట్లను అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అచీవర్స్ ఫ్యామిలీ టీమ్ ఏజెంట్లు నిలుగొండ వెంకటరాజు, పులిజాల హేమలత, అర్థం రాధా, దోసపాటి మురళి, మద్దూరు జంగయ్య, పసల కరుణ, పెంటబోయిన పుష్ప, నాగరాజు తదితర ఏజెంట్లు, కాలనీవాసులు, ఎల్ఐసీ భువనగిరి బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

పి వై ఎల్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రావిష్కరణ..

నూతనకల్, నవంబర్ 04 (తొలి వార్త) ఈ నెల 13న జరుగు పివైఎల్ సూర్యాపేట జిల్లా 9వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మహాసభల కరపత్రమును బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పి వై ఎల్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లగొండ నాగయ్య, డి రవి మాట్లాడుతూ గత ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యాచరణ, దేశంలో, రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందని,నిరుద్యోగ సమస్య, ఉద్యోగ, ఉపాధి సమస్యలు, గంజాయి, డ్రగ్స్, మద్యం, యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న నూతనకల్ మండల కేంద్రంలో జరుగు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా మహాసభలను జరుపుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రంలో నిరుద్యోగం, వైద్యరంగం, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించిందని వారన్నారు.ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, నిరుద్యోగ వ్యతిరేక సమస్యలపై గలమెత్తి ఉద్యమించిందని, విద్యా రంగంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు.ఎన్నికల ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నిర్వర్తించలేదని



ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కోసం జిల్లా మహాసభలను నిర్వహించు కోబోతుందని తెలిపారు.ఈ మహాసభలో జిల్లాలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని నిరుద్యోగం,యువజన రంగం, వైద్య రంగంలో వస్తున్న సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడం కోసం మరిన్ని ప్రణాళికలు రూపొందించుకో బోతుందని తెలిపారు.ఈ మహాసభలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా మాజీ అధ్యక్షులు దేసోజు మధు,జిల్లా నాయకులు బండి రవి, వీరబోయిన రమేష్,మున్న అశోక్,జటంగి సతీష్,గద్దం జానయ్య,ఉప్పునూతల కిష్టయ్య, సైదులు,కూసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన

ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్

పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి జిల్లా నవంబర్ 4 (తొలి వార్త) మణుగూరు మండలంలో ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి పట్ల పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవళిక భౌతికకాయానికి పూలమాల వేసి,ఘనంగా, నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న మహిళా కండక్టర్ ప్రవళిక మృతి అత్యంత బాధాకరమని, ఒక కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న మహిళను కోల్పోవడం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి, ప్రవళిక కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆదేశించడం, అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవళిక కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇవ్వడం హర్షణీయమన్నారు.ప్రవళిక కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు, ప్రభుత్వం మరియు ఆర్టీసీ తరపున కలిపి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్టీసీ తీసుకున్న నిర్ణయం మేరకు



బ్యాంకు ద్వారా రూ.కోటి ప్రమాద బీమా పరిహారం కూడా కుటుంబానికి అందనుందని,తెలిపారు.కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయ సహకారాలు వారి భవిష్యత్తుకు కొంత భరోసా కల్పిస్తాయని, ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతకు నిదర్శనమని అన్నారు. అయితే కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన బాధను ఎన్ని ఆర్థిక సహాయాలు అందించినా తీర్చలేమని విచారం వ్యక్తం చేశారు.ఆర్టీసీ కార్మికుల భద్రత, సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది మధ్య ఏవైనా సమస్యలు తలెత్తితే చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రవళిక కుటుంబానికి అండగా నిలుస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు.ఈ విషాద సమయంలో ప్రవళిక కుటుంబానికి అండగా నిలిచి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, ఎక్స్‌గ్రేషియా, ప్రమాద బీమా వంటి సహాయాలను ప్రకటించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, లకు, పినపాక నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ కస్తూర్బా గాంధీ బాలిక హాస్టల్ లో దారుణ పరిస్థితి

బెడ్లు లేక నేలపైనే పడుకుంటున్న బాలికలు

భోజనంలో పురుగులు వస్తున్నాయని ఆరోపణ

వెంటనే సందర్శించి వసతులు కల్పించాలి..!

బిఆర్ఎస్ నాయకుడు గుండెబోయిన వెంకటస్వామి డిమాండ్



చౌటుప్పల్,నవంబర్04 (తొలివార్త): మునుగోడు నియోజకవర్గం,చౌటుప్పల్ మున్సిపల్ 13వ వార్డ్ లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక హాస్టల్ లో సరైన వసతులు లేవని,బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చౌటుప్పల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుండెబోయిన వెంకటస్వామి ఆరోపించారు.

హాస్టల్ లో సమస్యలు ఏంటి?

బాలికలకు మెరుగైన భోజనం లేదు. భోజనంలో పురుగులు వస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.పడుకోవడానికి బెడ్లు లేవు,బాలికలు కిందనే పడుకుంటున్నారు.హాస్టల్ కు కనీస వసతులు కూడా లేవని ఆరోపించారు.

గుండెబోయిన వెంకటస్వామి మాట్లాడుతూ:

"మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంతం మీద శ్రద్ధ చూపడం లేదు.ఆయనకు మంత్రి పదవి మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రాంతం మీద లేదు.మా పిల్లలు చదువుకుంటున్న హాస్టల్ ను కొంచెం పట్టించుకొని,వారికి మెరుగైన భోజనం,పడుకోవడానికి రూమ్స్ కల్పించాలన్నారు.వెంటనే హాస్టల్ కు వచ్చి మా పిల్లల గోడును చూసి వారికి కావాల్సిన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.బాలికల భవిష్యత్తు,ఆరోగ్యం దృష్ట్యా అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి హాస్టల్ లో మౌలిక వసతులు మెరుగుపరచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కృష్ణసాగర్‌లో ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ పక్షోత్సవాలు

గిరిజన మహనీయుల త్యాగాలను స్మరించుకున్న సర్పంచ్ తాటి వాణి



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 4 (తొలివార్త) భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జనజాతీయ గౌరవ దివస్ పక్షోత్సవాల్లో భాగంగా కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటి వాణి పాల్గొని గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా సేవలను, ఆదివాసీ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుకోవాలని, గిరిజన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలని సూచించారు. జల్, జంగల్, జమీన్ హక్కుల కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి వాణి,గ్రామపంచాయతీ సెక్రటరీ ఎం. నాగిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

275వ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకల్లో


పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 04,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 275వ డివిజన్ బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, వరగాని వాసు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రఫియా బేగమ్, నిజాంపేట్ సర్కిల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్ బాబు, బిక్కన్ షా, ఆలేటి శ్రీనివాస్, కల్లోజి రవి, రామ్ చందర్ నాయక్, జితేందర్ రెడ్డి, బాల బ్రహ్మచారి, యశోద, శ్రీదేవి, లక్ష్మి, నవ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక నాయకులు పాల్గొని వరగాని వాసుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

17వ సదర్ సమ్మేళనానికి యాదవ సోదరులందరూ తరలిరావాలి

జెకే శేఖర్ యాదవ్ పిలుపు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 04,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ సెంటర్‌లో ఈ నెల 15-11-2026, ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు 17వ సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించనున్నట్లు సదర్ సమ్మేళనం చైర్మన్ జెకే శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు చెందిన యాదవ ఆత్మీయులు, యాదవ సోదరులందరూ ఈ సదర్ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక్, సింహం, గండి రాజు, బాలు, నాగరాజు, పాశం శ్రీకాంత్, దస్తగిరి, కృష్ణ, సంతోష్, మనీష్, వీరేష్, కుమార్ రాజు, వినోద్, తుకారం, మల్లేష్, రాకేష్ యాదవ్ తదితర యాదవ సోదరులు పాల్గొన్నారు.యాదవ ఐక్యత -- మన సంఘటిత శక్తి17వ సదర్ సమ్మేళనం విజయవంతం చేద్దాం!

సాగు భూమి సంరక్షణ పై రైతులకు అవగాహన..



నూతనకల్, నవంబర్ 04 (తొలి వార్త) మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని రైతు వేదికలో ఖేత్ బచావో, సాగు భూమి సంరక్షణ పై రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవికె గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి నరేష్ కుమార్ హాజరై రైతులకు విలువైన సూచనలు సందేశాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరిరక్షణ,నీటి వనరుల సంరక్షణ,ఎలినినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, ప్రత్యామ్నాయ పంటల సాగు, పంట మార్పిడి విధానాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.సాగు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా రైతులు స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్,వ్యవసాయ విస్తరణ అధికారి పావని, ఉపసర్పంచ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం



భద్రాద్రి జిల్లా నవంబర్ 4 (తొలి వార్త) ఉమ్మడి ఖమ్మం -- నల్గొండ -- వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం,నేడు 05-11-2026, గురువారం ఉదయం 11:00 గంటల నుంచి భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుంది. అక్టోబర్ 2023 సంవత్సరానికి డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవడానికి ఇంకా రెండు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.కావున అర్హులైన పట్టభద్రులు రేపు ఉదయం 11:00 గంటల నుంచి భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.డాక్టర్ తెల్లం వెంకట్రావు శాసనసభ్యులు, భద్రాచలం.

శ్రీ మణికంఠ మోటార్స్ ప్రారంభం

13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్న కౌన్సిలర్



చౌటుప్పల్, నవంబర్04 (తొలివార్త): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ మోటార్స్ షాప్ ను బుధవారం కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వాణి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ..నేటి యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం శుభపరిణామం. నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని,వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.శ్రీ మణికంఠ మోటార్స్ యజమాని చిలువేరు గణేష్ ను అభినందించారు. అనంతరం నూతన షాప్ యజమాని కుటుంబ సభ్యులు కలిసి వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొంగు ,సుర్వి సురేష్,బాలగోని శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

సారపాకగ్రామపంచాయతీలో
అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన

సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్






భద్రాద్రి జిల్లా నవంబర్ 4 (తొలి వార్త) బూర్గంపాడు మండలం పరిధిలోని సారపాక గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో 'స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సారపాక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు.ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందడమే ప్రభుత్వ లక్ష్యం:ఈ సందర్భంగా సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందని, లబ్ధిదారులకు సేవలు మరింత సులభతరం అవుతాయని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు వెంకన్న, ప్రసాద్,వీఆర్వో లు/రెవిన్యూ సిబ్బంది), పంచాయతీ కార్యదర్శి,జి,రవికుమార్,ప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణ గౌడ యువజన
సంఘం అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్





నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, తొలి వార్త నవంబర్ (04) ఆర్మూర్ పట్టణం లో ని పట్టణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నూతనంగా విధుల్లో చేరిన ఆర్మూర్ సీఐ చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షుడు నాగుల శివ గౌడ్, జనరల్ సెక్రటరీ ధర్పల్లి ముఖేష్ గౌడ్, సభ్యులు పాండ్యాల సచిన్ గౌడ్, ముసలిపురం వెంకటేష్ గౌడ్, ముసలి పురం అరుణ్ గౌడ్,ఖైరీ వెంకటేష్ గౌడ్,మెడిదల అంజి గౌడ్, అబ్బ గోని కార్తీక్ గౌడ్, ధ్యావతి మహదీప్, జంపాల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఇండిగో భారీ ప్లాన్.. 100 కొత్త విమానాలకు ఆర్డర్!

బ్రెజిల్ సంస్థ ఎంబ్రాయర్‌తో ఇండిగో కీలక చర్చలు

100 రీజనల్ జెట్‌లను కొనుగోలు చేయాలని ప్రతిపాదన

మరో 50 విమానాల కొనుగోలుకు కూడా ఆప్షన్

చిన్న నగరాలకు సర్వీసులు విస్తరించడమే ప్రధాన లక్ష్యం

ఒప్పందం ఖరారైతే 2030 నుంచి విమానాల డెలివరీ



దేశీయ విమానయాన రంగంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో (ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్) తన సేవలను మరింత విస్తరించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. చిన్న నగరాలకు విమాన కనెక్టివిటీని పెంచే లక్ష్యంతో, బ్రెజిల్‌కు చెందిన ప్రముఖ విమానాల తయారీ సంస్థ ఎంబ్రాయర్‌తో సుమారు 100 రీజనల్ జెట్‌ల కొనుగోలు కోసం ప్రాథమిక దశ చర్చలు ప్రారంభించింది. అంతేకాకుండా, భవిష్యత్తులో మరో 50 విమానాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఒక ఆప్షన్‌ను కూడా ఈ ఒప్పందంలో చేర్చాలని భావిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఏ మోడల్ విమానాలను కొనుగోలు చేయాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. చర్చలు ఫలించి, ఒప్పందం ఖరారైతే, విమానాల డెలివరీలు 2030 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 100 విమానాల ఆర్డర్ విలువ జాబితా ధరల ప్రకారం కొన్ని బిలియన్ డాలర్లు ఉండొచ్చని అంచనా. అయితే, సాధారణంగా ఇలాంటి భారీ ఒప్పందాలలో విమానయాన సంస్థలకు గణనీయమైన డిస్కౌంట్లు లభిస్తాయి.

14వ వార్డులో ప్రజల అవసరాల రీత్యా కొత్త బోరు

దివీస్ సహకారంతో ఏర్పాటు

స్థానిక ఎమ్మెల్యే,మున్సిపల్ కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్

ఉడుగు జ్యోతి రమేష్





చౌటుప్పల్,నవంబర్04 (తొలివార్త): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల ఆదేశాలతో,14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్,కో-ఆప్షన్ నెంబర్ సందగల్ల విజయ సతీష్ ల పర్యవేక్షణలో దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ సహకారంతో 14వ వార్డులో ప్రజల అవసరాల రీత్యా బోరు వేయించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ:

"14వ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మరియు బోరు వేయించిన దివీస్ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలు ఎలాంటివి ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తాము. 14వ వార్డులోని ప్రజలందరం కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కాల రవిగౌడ్,కామిశెట్టి చంద్రశేఖర్,ఓరగంటి భాను,మండలోజు శ్రీధర్ చారి,ఓరుగంటి భాను గౌడ్,ఎస్.కే మున్నా,రాజపేట యాదగిరి చారి,ఉడుగు కృష్ణ,ఎస్.కె జహీర్,మలిగే శ్రీను,ఉడుగు నరసింహ,వర్కాల శివ,ఉడుగు నవీన్,ఉడుగు సాయికుమార్,మండలోజు మనోజ్ చారి,వర్కాల లలిత,వర్కాల భాను,వర్కాల వెన్నెల,పద్మ,వర్కాల మంజుల,వర్కాల పద్మ,రాజపేట రమాదేవి,ఓరగంటి ఇందిర,చిలువేరు జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

తుఫాను దెబ్బకు నేలకొరిగిన పంటలు..

రైతన్నకు తీరని నష్టం!

సోంపల్లిలో మురసు తుఫాను బీభత్సం..

నేలకు ఒరిగిన వరి, పత్తి పంటలు

పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపం..

ఆందోళనలో అన్నదాతలు

పంట నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 4 (తొలివార్త) ఆరుగాలం కష్టపడి సాగు చేసిన రైతన్నకు ప్రకృతి మరోసారి కన్నీళ్లు మిగిల్చింది. మురసు తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలు,వీచిన ఈదురుగాలుల కారణంగా బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామ పరిధిలో వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.పచ్చని పొలాల్లో కళకళలాడాల్సిన పంటలు గాలుల ధాటికి నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతికొచ్చే దశలో ఉన్న పంటలు ఒక్కసారిగా నేలపాలు కావడంతో పెట్టిన పెట్టుబడులు ఎలా తిరిగి వస్తాయోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

గాలుల ధాటికి నేలవాలిన వరి..

సోంపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో సాగు చేసిన వరి పంట మురసు తుఫాను ప్రభావానికి తట్టుకోలేక నేలకు ఒరిగిపోయింది.కంకులు వేసి పంట కోతకు సిద్ధమవుతున్న సమయంలో బలమైన గాలులు వీయడంతో వరి పైరు మొత్తం వాలిపోయింది.నేలపై పడిపోయిన వరి కంకులు తడిసిపోవడం, ధాన్యం రంగు మారడం, గింజలు మొలకెత్తే ప్రమాదం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పంట కోతకు కూలీల ఖర్చులు పెరగడంతో పాటు, నేలకొరిగిన వరిని కోయడం కూడా రైతులకు అదనపు భారంగా మారనుంది.

పత్తి రైతులకూ తప్పని కష్టాలు..

వరి పంటతో పాటు పత్తి సాగు చేసిన రైతులు కూడా తుఫాను ప్రభావంతో నష్టాలను ఎదుర్కొంటున్నారు.ఈదురుగాలుల కారణంగా పత్తి మొక్కలు వంగిపోవడం, కొన్ని చోట్ల నేలకు ఒరగడం, కాయలు దెబ్బతినడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల కోసం వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టిన రైతులకు ప్రకృతి వైపరీత్యం రూపంలో మరో దెబ్బ తగిలింది.పంట దిగుబడి తగ్గడంతో పాటు నాణ్యత దెబ్బతినే అవకాశం ఉండటంతో పత్తి రైతులు దిగులు చెందుతున్నారు.

అప్పులు చేసి సాగు.. ఆదుకునేది ఎవరు?

వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని బతుకుతున్న రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేశారు.పంటలు బాగా పండితే అప్పులు తీర్చి కుటుంబ అవసరాలు తీర్చుకోవచ్చని ఆశించారు.అయితే పంట చేతికొచ్చే సమయంలో తుఫాను రూపంలో ప్రకృతి విరుచుకుపడటంతో వారి ఆశలు ఆవిరవుతున్నాయి.ఒకవైపు సాగు ఖర్చులు, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు రైతులను కోలుకోలేని పరిస్థితికి నెట్టే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి.. నష్టపరిహారం అందించాలి!

సోంపల్లి గ్రామంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, పత్తి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులు కోరుతున్నారు.పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని, రైతుల కష్టాన్ని గుర్తించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సోంపల్లి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. పంటలు నేలకొరిగాయి.. రైతుల ఆశలు కూలిపోయాయి.. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నదాతలను ఆదుకుంటారా? అనేది వేచి చూడాల్సిందే!

వద్దిరెడ్డిగూడెంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

పాల్గొన్న కాంగ్రెస్ మండల, నియోజకవర్గ ముఖ్య నాయకులు



గుర్రంపోడు నవంబర్ 04 తొలివార్త: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు గ్రామపంచాయతీ పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ఇస్లావత్ కోటి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుడు కోటి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన ఇంటిలో కోటి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, జాల చిన్న సత్తయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ కమతం జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన్ రెడ్డి లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు చందా కరుణాకర్ రెడ్డి, చందా నాగేందర్ రెడ్డి, చందా రాం రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని లబ్ధిదారుడి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్ ఎల్ సి ముందు చేసుకున్న అగ్రిమెంట్లను వెంటనే అమలు చేయాలి

ఏ ఐ టి యు సి కేంద్ర కమిటీ నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 4(తొలి వార్త) ఏఐటీయూసీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తో మేనేజ్మెంట్ చేసుకున్న అగ్రిమెంట్లు పరిష్కరించాలని కోరుతూ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రామచందర్ కి, మరియు ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులకు వేరువేరుగా మెమోరండాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ వై రాంగోపాల్ మాట్లాడుతూ,ఆర్ ఎల్ సి ముందు చేసుకున్న అగ్రిమెంట్లను వెంటనే అమలు చేయాలని,డిపెండెంట్ లకు వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని,గనులకు అవసరమైన మెటీరియల్స్ తక్షణమే సరఫరా చేయాలని టీఎస్ జెన్కో మరియు ట్రాన్స్కో నుండి సింగరేణి కి రావాల్సిన 59 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలనిసింగరేణిలో రాజకీయ జోక్యం తగ్గించాలని అన్నారు. మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలని, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని సొంత ఇంటి పథకాన్ని అర్హులైన ప్రతి కార్మికునికి అమలు చేయాలని, కార్మికులకు సేఫ్టీ మెటీరియల్స్ టోపీ బూట్లు, టూల్స్ అందుబాటులో ఉంచాలని కోరారు.కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు ఏఐటీయూసీ మరోసారి ఆందోళనకు సిద్ధమవుతోందని కావున కార్మిక సహోదరులు అందరూ ఏఐటియుసి చేసే పోరాటాలకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పుల్లారావు ఆఫీస్ బేరర్స్ఆవుల నాగరాజు,ఆధర్ల సురేందర్, ఫిట్ సెక్రటరీలు సాయి ప్రకాష్ చారి, బి రవి కుమార్,సతీష్,జి శ్రీనివాసరావు, ఈసం శ్రీనివాసరావు,సుదీప్ జానకి ప్రసాద్, గౌస్ పాషా,వలి బొక్క శ్రీనివాస్, ఉడత శివ కుమార్, తేనేటి నారాయణ, ఇమాముద్దీన్, తదితరులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం ఎస్ఈసీ పునేఠా

ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రేపే

ఎన్నికలపై ఎస్ఈసీ సమీక్ష.. కీలక ఆదేశాలు

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పోలింగ్‌కు పెద్దగా ఇబ్బందులు ఉండబోవని ఆయన తెలిపారు. బుధవారం విజయవాడలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపాలని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఓటర్లకు, సిబ్బందికి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, పోలింగ్ విధుల్లో 2.52 లక్షల మంది, కౌంటింగ్‌లో 52 వేల మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీకి అనుమతిస్తామని, ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2.61 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఎన్నికల బందోబస్తుపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒకే దశలో పోలింగ్ జరుగుతున్నందున రద్దీని నియంత్రించేందుకు తగినంత బలగాలను మోహరించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 582 జెడ్పీటీసీ స్థానాలు, 7,767 ఎంపీటీసీ స్థానాలకు గాను ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే 77 జెడ్పీటీసీ స్థానాలు, 2,051 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో, మిగిలిన స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల బరిలో 2,169 మంది జెడ్పీటీసీ అభ్యర్థులు, 18,843 మంది ఎంపీటీసీ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.28 కోట్ల మంది పురుషులు, 1.32 కోట్ల మంది మహిళలు, 1,282 మంది ఇతరులు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఓటర్ల సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 31,460 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
గురువారం 05 - 11 - 2026

శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది. ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్దంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారీనాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళు తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్ట్జ్ల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. ప్రస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %జు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

ఇంట్లో ఫ్రిజ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే

దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %జు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత







ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లీ, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.

1 / 7

ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.

2 / 7

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

3 / 7

మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.

4 / 7

సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 7

ఓట్స్: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్ఫరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

ఓట్స్: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్ఫరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

6 / 7

బార్లీ: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

బార్లీ: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు



ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

ఎల్పీజీ కమర్షియల్ సిలిండర్ ధర మరోసారి పెంపు

నవంబర్ మొదటి రోజే కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల ధరలను చమురు సంస్థలు పెంచాయి

19 కిలోల సిలిండర్‌పై నగరాన్ని బట్టి రూ.10 నుంచి రూ.17 వరకు పెంపు ప్రకటించాయి



ఎల్పీజీ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ సంస్థలు మరోసారి షాకిచ్చాయి. నవంబర్ ఒకటో తేదీన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచాయి. హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్లు, క్యాటరింగ్ వ్యాపారులు ఉపయోగించే 19 కిలోల సిలిండర్ ధరను నగరాన్ని బట్టి రూ.10 నుంచి రూ.17 వరకు పెంచాయి. దీపావళి వేళ వ్యాపారం ఎక్కువగా జరిగే ఆ సమయంలో ధరలు పెరగడం హోటల్ నిర్వాహకులకు అదనపు భారంగా మారనుంది. అయితే ఇళ్లలో వంటకు ఉపయోగించే 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. దీంతో సామాన్య కుటుంబాలకు ప్రస్తుతానికి ఊరట లభించినట్లైంది.తాజా ధరల పెంపుతో దేశంలోని ప్రధాన నగరాల్లో కమర్షియల్ సిలిండర్ ధరలు మారాయి. దిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ.2,810 నుంచి రూ.2,820కి చేరింది. అంటే ఒక్కో సిలిండర్‌పై రూ.10 పెరిగింది. హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,065గా నమోదైంది. గృహ వినియోగ సిలిండర్ ధర రూ.994 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.2,983 నుంచి రూ.2,994.50కి చేరింది. ఇక్కడ రూ.11.50 పెరిగింది. అహ్మదాబాద్‌లో రూ.10.50 పెరిగి రూ.2,842కు చేరింది.కమర్శియల్ గ్యాస్ ధరలు పెరగడం ఇదే తొలిసారి కాదు. గత కొన్ని నెలలుగా ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. అక్టోబర్ 1న దిల్లీలో 19 కిలోల సిలిండర్ ధరను రూ.62.50 పెంచారు. అంతకుముందు సెప్టెంబర్?లో కూడా ధరలు పెరిగాయి. ఇప్పుడు నవంబర్ 1న మరోసారి పెంపు ప్రకటించారు. ఇలా వరుసగా మూడు నెలల ధరలు పెరగడం గమనార్హం. అయితే తాజా పెంపు గత నెలతో పోలిస్తే తక్కువగానే ఉంది.ఈ ఏడాది మే 1వ తేదీన కమర్షియల్ గ్యాస్ ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. ఒక్కో సిలిండర్?పై దాదాపు రూ.1,000 పెరగడంతో దిల్లీలో ధర రూ.3,071.50కు చేరింది. దీంతో హోటల్ వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత జులై, ఆగస్టు నెలల్లో చమురు సంస్థలు కలిపి రూ.380 వరకు ధర తగ్గించాయి. దీంతో వ్యాపారులకు కొంత ఊరట లభించింది. కానీ సెప్టెంబర్? నుంచి మళ్లీ పెంపు మొదలైంది. అక్టోబర్?లో రూ.65 పెరగ్గా, నవంబర్?లో మరోసారి ధరలు పెరిగాయి.కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, ధాబాలకు చాలా అవసరం. వీటిలో రోజుకు ఎక్కువ సిలిండర్లు వినియోగించే వ్యాపారాలకు చిన్నపాటి ధరల పెంపు కూడా నెలవారీ ఖర్చులపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఇతర సరుకుల ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోటల్ నిర్వాహకులకు గ్యాస్ పెంపు మరో భారంగా మారనుంది.దేశంలో గ్యాస్ ధరల మార్పులకు అంతర్జాతీయ పరిస్థితులు కూడా ఒక కారణంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. పశ్చిమాసియా దేశాల నుంచి వచ్చే ఎల్పీజీ సరఫరాలో ఆ మార్గం కీలక పాత్ర పోషిస్తుంది. అక్కడ భద్రతాపరమైన సమస్యలు పెరిగితే నౌకల రవాణా ఖర్చులు కూడా పెరుగుతాయి.దీనికి తోడు అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో మార్పులు, సౌదీ అరేబియా నుంచి వచ్చే ఎల్పీజీ ధరలు కూడా దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపుతాయి. భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది. అందువల్ల అంతర్జాతీయ సరఫరాలో ఆటంకాలు ఏర్పడితే దేశీయ ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచినప్పటికీ కమర్షియల్ గ్యాస్ ధరలు మాత్రం వరుసగా పెరుగుతున్నాయి.

క్రెడిట్ కార్డుతో డబ్బులు డ్రా చేస్తున్నారా.. అయితే మీ కొంప మునిగినట్లే..!



ఈ మధ్య కాలంలో క్రెడిట్ కార్డుల వాడకం పెరిగిపోయింది. చాలా మంది క్రెడిట్ కార్డు యూజ్ చేస్తున్నారు. కొందరైతే రెండు లేక మూడు క్రెడిట్ కార్డులు కూడా వాడుతున్నారు. అయితే క్రెడిట్ కార్డును ఇష్టమొచ్చినట్లు వాడితే మొదటికే మోసం అవుతుంది. అందుకే క్రెడిట్ కార్డును జాగ్రత్తగా వాడాలి. కొంత మంది క్రెడిట్ కార్డుతో ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేస్తారు. ఇది చాలా డెంజర్ అని గుర్తుంచుకోవాలి. ఇలా చేయడం వెంటనే మీరు తీసుకున్న డబ్బుపై వడ్డీ పడుతుంది. దీనికి ఎలాంటి గ్రేస్ పీరియడ్ ఉండదు. వడ్డీ భారీగా ఉంటుంది. బ్యాంకును బట్టి 35 శాతం నుంచి 45 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తారు. అంటే దాదాపు రూ.4 వడ్డీ వసూలు చేస్తారని గుర్తుంచుకోవాలి. క్రెడిట్ కార్డుతో ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తే 2 శాతం నుంచి 3 శాతం ఫీజు కూడా వసూలు చేస్తారు. ఇక కొంత మంది క్రెడిట్ కార్డు ఉపయోగించి డబ్బులు తీసుకుంటారు. క్రెడిట్ స్వైప్ చేసుకుని కమీషన్ తీసుకుని డబ్బులు ఇచ్చే వారు ఉంటారు. ఇలా క్రెడిట్ కార్డు ద్వారా డబ్బులు తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పై ప్రభావం పడడంతో పాటు తీసుకున్న డబ్బులు సకాలంలో చెల్లించకుంటే భారీ వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. అందుకే క్రెడిట్ కార్డుతో ఏటీఎం ద్వారా డబ్బులు విత్ డ్రా చేయకూడదు. అలాగే క్రెడిట్ కార్డుతో డబ్బులు తీసుకోకూడదు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచిన ప్రముఖ ఎన్బీఎఫ్సీ సంస్థ..! క్రెడిట్ కార్డులతో షాపింగ్, బిల్ పేమెంట్లు చేయవచ్చు. దీనికి దాదాపు 30 రోజుల వరకు ఎలాంటి వడ్డీ ఉండదు. అయితే మీరు వాడిన క్రెడిట్ కార్డు బిల్లు సకాలంలో చెల్లించాలి. లేకుంటే దానికి కూడా భారీగా వడ్డీ వసూలు చేస్తారు. చాలా బ్యాంకులు క్రెడిట్ కార్డు బిల్లులను ఈఎంఐగా మార్చుకునే అవకాశం కల్పిస్తున్నాయి. అయితే ఇదేదో బాగానే ఉందని మీరు బిల్లును ఈఎంఐగా కన్వర్ట్ చేసుకుంటే వడ్డీ కూడా ఎక్కువగా చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రెడిట్ కార్డు డబ్బులు డ్రా చేసినే తర్వాత 2 నుంచి 3 శాతం అడ్వాన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మీరు తీసుకున్న డబ్బుపై ప్రతి రోజూ 35 శాతం నుంచి 45 శాతం వడ్డీ వసూలు చేస్తారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీ అందిస్తున్న బ్యాంకు ఇదే..!



చాలా మంది ఉద్యోగులకు రిటైర్డ్ కాగా కొంత మొత్తంలో డబ్బులు వస్తుంటాయి. కొందరికి ఆ డబ్బుతోనే జీవితాంతం కాపాడాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకే సీనియర్ సిటిజన్లు సురక్షితమైన ఫిక్స్ డ్ డిపాజిట్లలో డిపాజిట్ చేస్తుంటారు. అయితే అయితే అధిక వడ్డీ రేట్లు ఉన్న బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం వల్ల వారికి కాస్త ఎక్కువ వడ్డీ వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం సీనియర్ సిటిజన్లకు పలు స్మాల్ ఫైనాన్స్, ప్రైవేట్, ప్రభుత్వం బ్యాంకులు మంచి వడ్డీ రేటును అందిస్తున్నాయి. ఇందులో సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా వడ్డీ రేట్లు చెల్లిస్తోంది. సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రూ.3 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్ల పై పండుగ సీజన్ కోసం ప్రత్యేక వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తోంది. ఈ ఆఫర్ కింద సాధారణ డిపాజిటర్లు 8.25 శాతం వరకు, సీనియర్ సిటిజన్లు ఐదేళ్ల డిపాజిట్లపై 8.60 శాతం వరకు వడ్డీని పొందవచ్చు. ఈ ప్రత్యేక రేట్లు అక్టోబర్ 30 నుంచి నవంబర్ 16, 2026 వరకు వర్తిస్తాయి. బ్యాంక్, 18 నెలలు, 30 నెలల ఫిక్స్‌డ్ డిపాజిట్లతో సహా ఎంపిక చేసిన తక్కువ కాలపరిమితులపై కూడా ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను చెల్లిస్తోంది. సాధారణ డిపాజిటర్లు ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 8.25% వడ్డీ రేటును పొందవచ్చు. వర్తించే నిబంధనలు, షరతులకు లోబడి, ఈ డిపాజిట్లపై వార్షిక రాబడి 8.51 శాతంగాగా ఉంటుందని బ్యాంక్ పేర్కొంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంకు.. 30 నెలల కాలపరిమితి గల డిపాజిట్లపై బ్యాంక్ 8.10 శాతం వడ్డీ రేటును ఆఫర్ చేస్తుండగా... 18 నెలల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు 8.01 శాతం వడ్డీ అందిస్తోంది. ఆఫర్ కాలంలో రూ.3 కోట్ల లోపు అర్హత గల డిపాజిట్లపై ఈ ప్రత్యేక రేట్లు వర్తిస్తాయి. డిపాజిట్ బుక్ చేసే ముందు కస్టమర్లు వర్తించే కాలపరిమితి, నిబంధనలను పరిశీలించాల్సి ఉంటుంది. ప్రత్యేక పండుగ ఆఫర్ కింద సీనియర్ సిటిజన్లు ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 8.60 శాతం వరకు సంపాదించవచ్చు. వర్తించే నిబంధనలు, షరతులకు లోబడి, ఈ డిపాజిట్లపై వార్షిక రాబడి 8.88 శాతం వరకు కూడా ఉంటుందని బ్యాంక్ వివరించింది. 30 నెలల కాలపరిమితికి, సీనియర్ సిటిజన్లు 8.25% సంపాదించవచ్చు, కాగా 18 నెలల డిపాజిట్లపై వడ్డీ రేటు 8.16 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు కస్టమర్లు వివిధ కాలపరిమితులలో వడ్డీ రేట్లను పోల్చి చూసుకోవాలి. 5 ఏళ్ల కాలపరిమితి గల రూ.5 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ పై సీనియర్ సిటిజన్లకు 8.60 శాతం వడ్డీతో రూ.7,65,134 వస్తాయి. ఇందులో వడ్డీ రూ.2,65,134 ఉంటుంది. ఎఫ్డీలు చేసే ముందు బ్యాంకుల గురించి తెలుసుకోవాలి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే రిస్క్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. అయిత ఏ బ్యాంకులో అయిన రూ.5 లక్షల వరకు బీమా ఉంటుంది. అందుకే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో భారీ మొత్తంలో ఎఫ్డీ చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండో త్రైమాసిక ఫలితాలు విడుదల.. పెరిగిన లాభం..!



అతి పెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండో త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. ఏడాది ప్రాతిపదిక నికర లాభంలో 14.3 శాతం వృద్ధిని సాధించింది. బ్యాంకు నికర లాభం రూ. 23,038 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ ఆదాయంలో బలమైన వృద్ధి సాధించింది. ఈ త్రైమాసికంలో కేటాయింపులు తగ్గడం బ్యాంకు ఆదాయానికి ఊతమిచ్చాయి. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం అంటే పొందిన వడ్డీకి, చెల్లించిన వడ్డీకి మధ్య ఉన్న వ్యత్యాసం ఏడాది ప్రాతిపదికన 15 శాతం పెరిగి రూ. 49,143 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ. 42,847 కోట్లుగా ఉంది. ఆదాయంలో బలమైన వృద్ధి ఉన్నప్పటికీ ఎస్‌బీఐ నిర్వహణ లాభం 1.4 శాతం తగ్గి, గత ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ. 27,311 కోట్ల నుంచి రూ. 26,937 కోట్లకు పడిపోయింది. ఈ త్రైమాసికంలో బ్యాంకుకు రూ. 7,288 కోట్ల మేర ఒకేసారి వచ్చే ఆదాయం లభించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో కేటాయింపులు గణనీయంగా తగ్గి రూ. 4,217 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే కాలంలో ఇవి రూ. 5,400 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు జూన్ త్రైమాసికంతో పోలిస్తే కూడా ఈ కేటాయింపులు తక్కువగానే ఉన్నాయి. ఎస్బీఐ, ఇండియన్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఎల ఈ త్రైమాసికంలో ఆస్తుల నాణ్యత మరింత మెరుగుపడింది. స్థూల మొండి బకాయిల నిష్పత్తి, అంతకుముందు త్రైమాసికంలోని 1.47 శాతం నుండి 1.39 శాతానికి తగ్గింది. గతేడాది ఇదే కాలానికి ఎస్‌బీఐ మొండి బకాయిల కోసం రూ.4,132 కోట్లు ప్రొవిజన్లు కింద కేటాయించగా.. ఈ ఏడాది ఆ మొత్తం రూ.2,759 కోట్లకు తగ్గింది. అలాగే నికర మొండి బకాయిల నిష్పత్తి కూడా గత త్రైమాసికంలోని 0.38 శాతం నుంచి 0.36 శాతానికి తగ్గింది. సమీక్షా త్రైమాసికంలో ఎస్‌బీఐ స్లిప్పేజ్ నిష్పత్తిని 0.50 శాతంగా నమోదు చేయగా, దేశీయ నికర వడ్డీ మార్జిన్ 3.11 శాతంగా ఉంది. ఆదాయ ఫలితాల ప్రకటన తర్వాత, ఎస్‌బీఐ షేర్లు 0.73 శాతం తగ్గి రూ. 979.75 వద్ద ట్రేడయ్యాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఐటీ ఉద్యోగాల కోత మేనేజర్ కంటతడి, రెడిట్‌లో వైరల్ పోస్ట్




ఐటీ కంపెనీలలో ఉద్యోగాల కోత ఇప్పుడు సర్వసాధార ణమైపోయింది. ఉన్నపళంగా ఒకే ఒక్క మెయిల్‌తో ఉద్యోగులను తీసేస్తున్నారు. ఇలా వేలాది మంది ఉద్యోగాలు కోల్పోతున్న తరుణంలో, చెన్నైకి చెందిన ఓ ఐటీ మేనేజర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు అందరినీ కంటతడి పెట్టిస్తోంది. చెన్నైలోని ఓ ఐటీ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి, రెడిట్ లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఎప్పటిలాగే ఆఫీసుకు వెళ్లిన తనను పై అధికారులు ఓ ప్రత్యేక గదిలోకి పిలిచి, ఒక ఎక్సెల్ షీట్ చేతికిచ్చారని అందులో పేర్కొన్నారు. ఆ షీట్‌లో మొత్తం 12 మంది ఉద్యోగుల పేర్లు ఉన్నాయి. వాళ్లందరినీ శుక్రవారం లోగా ఉద్యోగంలోంచి తీసేయాలని తనకు ఆదేశాలు అందాయి. ఒక్కో ఉద్యోగితో మాట్లాడి, వాళ్లను ఎందుకు తొలగిస్తున్నారో చెప్పడానికి కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఇచ్చారట. ఈ లిస్టులో ఉన్నవాళ్లెవరూ కొత్తవాళ్లు కాదు. దాదాపు 10 ఏళ్లుగా, అంటే 2016 నుంచి నాతో కలిసి పనిచేస్తున్న నా సహోద్యోగులు. ఎన్నో రాత్రులు మేల్కొని, తెల్లవారుజామున 3 గంటల వరకు కంపెనీ కోసం కలిసికట్టుగా కష్టపడ్డాం. వాళ్లంతా నాకు స్నేహితులు, కుటుంబ సభ్యుల వంటి వాళ్లు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వల్చర్ ఏఐ సూపర్ క్లస్టర్: చెన్నైలో దిగిపోయింది! భారత్ భవిష్యత్తు మారబోతోంది. వీరిలో చాలామంది నన్ను ప్రేమగా 'అన్నా' అని పిలుస్తారు. వాళ్ల తల్లిదండ్రులు, పిల్లలు, కుటుంబ పరిస్థితులు అన్నీ నాకు తెలుసు. అలాంటి వాళ్లను పిలిచి, 'ఇకపై మీకు ఉద్యోగం లేదు' అని నేను ఎలా చెప్పగలను అని ఆ మేనేజర్ తన పోస్టులో వాపోయారు. ఉద్యోగం తీసేయాల్సిన వాళ్ల లిస్టులో ఒక సీనియర్ డెవలపర్ ఉన్నారు. ఆయన కొద్ది నెలల క్రితమే సొంత ఇంటి కోసం పెద్ద మొత్తంలో హోమ్ లోన్ తీసుకున్నారు. మరో ఉద్యోగి తల్లి క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. ఆమె వైద్య ఖర్చులన్నీ కంపెనీ ఇచ్చే హెల్త్ ఇన్సూరెన్స్‌పైనే ఆధారపడి ఉన్నాయి. ఇంకో ఉద్యోగి భార్యకు వచ్చే నెల డెలివరీ కాబోతోంది అని ఆయన వివరించారు. ఏఐ బబుల్ పేలింది! చైనాలో మొదలైంది, తర్వాత ఏంటి ఇంతటి కష్టాల్లో ఉన్న ఉద్యోగుల దగ్గరికి వెళ్లి, 'మీ సామాన్లు సర్దుకుని వెళ్లిపోండి' అని ఎలా చెప్పాలి అని ఆ మేనేజర్ ప్రశ్నించారు. కంపెనీలు తీసుకునే ఇలాంటి కఠినమైన నిర్ణయాలకు మాలాంటి మిడిల్ మేనేజర్లే బలిపశువులు అవుతున్నారు. పై అధికారులకు ఉద్యోగుల కన్నీళ్లు, వాళ్ల కుటుంబ కష్టాలు కనిపించవు. వాళ్లకు కేవలం పని జరగాలి, అంతే అని ఆయన ఆవేదన చెందారు. ఈ పని చేసే బదులు, నేనే రాజీనామా చేసి వెళ్లిపోతే బాగుంటుందని అనిపించింది. కానీ, నేను మానేసినా పరిస్థితి మారదు. నా స్థానంలో మరో మేనేజర్ వచ్చి ఎలాగూ వాళ్లను తీసేస్తాడు అనే వాస్తవం నన్ను తీవ్రమైన మానసిక సంఘర్షణకు గురిచేసింది. ఉద్యోగం కోల్పోబోతున్న ఆ ఉద్యోగులను నేను ఎలా ఎదుర్కోవాలో అర్థం కావడం లేదు అని తన పోస్టును ముగించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఎంతోమంది దృష్టిని ఆకర్షిస్తోంది.

డిస్నీలో మరోసారి లేఆఫ్స్ కలకలం..

వేలాది మంది ఉద్యోగులపైవేటు.. ఖర్చులు తగ్గింపే లక్ష్యమంటున్న సీఈఓ..



ప్రపంచ ప్రఖ్యాత ఎంటర్‌టైన్‌మెంట్ దిగ్గజం 'ది వాల్ డిస్నీ కంపెనీ' మరోసారి భారీ సంఖ్యలో ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. కంపెనీలో ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవడంతో పాటు నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో సూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జోష్ డి అమారో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే రోజుల్లో వేలాది మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికలో భాగంగా, తమతమ విభాగాల్లో వార్షిక ఖర్చులను ఏకంగా 20 శాతం వరకు తగ్గించుకోవాలని డిస్నీ మేనేజర్‌లను ఆదేశించినట్లు ప్రముఖ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి సర్దుబాటు చేసిన ప్రతి షేర్‌పై రెండంకెల వృద్ధిని సాధించాలనే లక్ష్యంతో డిస్నీ ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. డిస్నీ సంస్థ గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 2,31,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. అయితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వేగంగా మారుతున్న తీరు, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించని చిత్రాల వసూళ్లు, స్ట్రీమింగ్ రంగంలో పెరుగుతున్న పోటీ, అంతర్జాతీయ థీమ్ పార్క్‌లలో తగ్గుతున్న సందర్శకుల రద్దీ వంటి పలు సవాళ్లను డిస్నీ ఎదుర్కొంటోంది. ఈ ప్రతికూలతల నడుమ కంపెనీ లాభదాయకతను కాపాడుకోవడానికి వ్యయ నియంత్రణే మార్గమని యాజమాన్యం భావిస్తోంది.ఉద్యోగులకు గుడ్ న్యూస్.. మీ వద్దకే రానున్న పీఎఫ్ అధికారులు..! ఈ వ్యయాల తగ్గింపు ప్రక్రియలో భాగంగా వివిధ విభాగాలపై భారం సమానంగా ఉండదని, కొన్ని వ్యాపార యూనిట్లు ఇతరులకన్నా ఎక్కువ కోతలను ఎదుర్కొనే అవకాశం ఉందని సమాచారం. ఇలా ఆదా చేసిన నిధులను తిరిగి చలనచిత్ర, టెలివిజన్ ప్రోగ్రామింగ్, నూతన సాంకేతిక ఆవిష్కరణలు, అలాగే థీమ్ పార్క్‌లు మరియు క్రూయిజ్ షిప్ వ్యాపారాల విస్తరణలో తిరిగి పెట్టుబడిగా పెట్టాలని సీఈఓ జోష్ డి అమారో ప్రణాళిక రూపొందించారు. గతంలో ఆగస్టు నెలలో షేర్‌హోల్డర్లకు హెచ్చరించిన డిస్నీ, ఇప్పటికే ఈ ఏడాది ఏప్రిల్ మరియు జూలై నెలల్లో వేర్వేరు దశల్లో ఉద్యోగాల కోట్లను ప్రకటించడంతో పాటు కొద్దిమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు స్వచ్ఛంద పదవీ విరమణ ఆఫర్లను కూడా అందించింది. ప్రస్తుతం చేపడుతున్న ఈ తాజా భారీ పునర్వ్యవస్థీకరణతో డిస్నీ సంస్థ భవిష్యత్తులో డిజిటల్ మరియు వినోద రంగాలలో ఎదురయ్యే పోటీని మరింత ధీటుగా ఎదుర్కొనేందుకు వీలవుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, వరుస లేఆఫ్స్ ప్రకటనలు మాత్రం డిస్నీ ఉద్యోగులలో తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.



తొలి వారాంతంలోనే రూ.75 కోట్ల వసూళ్లు.. వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం' బ్లాక్‌బస్టర్ !

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఆదర్శ కుటుంబం' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం 'బ్లాక్‌బస్టర్' అంటూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో వెంకటేశ్ అభిమానులు, చిత్ర బృందం ఈ విజయాన్ని ఆనందంగా జరుపుకుంటున్నారు. చాలా కాలం తర్వాత వెంకటేశ్, త్రివిక్రమ్ కలిసి పనిచేయడంతో ఈ సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధి శెట్టి నటించారు. నివేదా పేతురాజ్, రావు రమేశ్, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చిత్ర బృందం ప్రకటించింది. తొలి వారాంతానికే ప్రపంచవ్యాప్తంగా రూ.75 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం సినిమాకు లభిస్తున్న ఆదరణను తెలియజేస్తోంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని నిర్మాతలు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో 'బ్లాక్‌బస్టర్' అని ప్రకటిస్తూ వసూళ్ల వివరాలను వెల్లడించారు. విదేశీ మార్కెట్‌లోనూ 'ఆదర్శ కుటుంబం'కు మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో ఈ సినిమా ఇప్పటికే 10 లక్షల డాలర్లకు పైగా వసూళ్లు సాధించింది. మరోవైపు దేశీయంగా ప్రముఖ టికెట్ బుకింగ్ వేదిక బుక్‌మైషోలోనే 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ లెక్కలు సినిమాకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణను తెలియజేస్తున్నాయి. తొలి వారాంతంలో మంచి వసూళ్లు సాధించినప్పటికీ, సోమవారం నుంచి సినిమా వసూళ్లు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. సాధారణంగా వీకెండ్ హాలీడేస్‌లో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే వీక్ డేస్‌లోను అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకర్షించగలిగితే సినిమా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కుటుంబ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందిన ఈ చిత్రానికి వచ్చే రోజుల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో చూడాలి. తొలి వారాంతంలో రూ.75 కోట్ల మార్కును అందుకున్న 'ఆదర్శ కుటుంబం' వసూళ్లు మరింత పెరిగి కొత్త రికార్డులు సృష్టిస్తాయా? అనేది ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.





ప్రేమలో దారుణంగా మోసపోయా, డిప్రెషన్‌లోకి వెళ్లా.. జీవితంలోని చేదు అనుభవాన్ని బయటపెట్టిన రెజీనా!



గ్లామరస్ పాత్రలకే పరిమితం కాకుండా, విభిన్నమైన కథలు, పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రెజీనా కసాండ్రా. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం నయనతార ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మూకుత్తి అమ్మన్ 2' సినిమాలో కీలకమైన ప్రతికూల ఛాయలున్న పాత్రలో కనిపించనున్నారు. తెలుగులో ఈ చిత్రం 'మహాశక్తి' పేరుతో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న రెజీనా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో ప్రేమలో ఎదురైన చేదు అనుభవం తనను ఎంతగా కుంగదీసిందో వివరించారు. తన గత ప్రేమ బంధం గురించి మాట్లాడుతూ.. 2020లో తన జీవితంలో ఊహించని సంఘటన చోటుచేసుకుందని రెజీనా వెల్లడించారు. ప్రేమ బంధం అర్ధాంతరంగా ముగియడంతో పాటు, ఆ సంబంధంలో తాను తీవ్రంగా మోసపోయానని చెప్పారు. ఆ పరిణామం తనపై తీవ్ర మానసిక ప్రభావం చూపిందని, కొంతకాలం డిప్రెషన్‌తో బాధపడ్డానని తెలిపారు. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని, ఆ అనుభవం తర్వాత కొంతకాలం ఎలాంటి కొత్త ప్రేమ బంధంలోకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నానని రెజీనా పేర్కొన్నారు. ఆ సమయంలో ఎదురైన మానసిక సంఘర్షణ తన జీవితాన్ని మరో కోణంలో ఆలోచించేలా చేసిందని వివరించారు. కష్టకాలం నుంచి బయటపడటానికి తనకు తానే సమయం కేటాయించుకోవడం ఎంతో ఉపయోగపడిందని రెజీనా చెప్పారు. ఇతరుల నుంచి ప్రేమ, ఆదరణ, ఓదార్పు ఆశించే ముందు మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకోవాలని సూచించారు. ప్రేమలో ఎదురైన వైఫల్యాలే కాకుండా, చాలామంది యువతులు జీవితంలో ఏదో ఒక దశలో లైంగిక వేధింపులు, ఇతర చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. తన స్నేహితులతో మాట్లాడినప్పుడు ఇలాంటి సమస్యలు ఎంత విస్తృతంగా ఉన్నాయో అర్థమైందని తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు బాధితులు తమనే తాము నిందించుకోవద్దని రెజీనా సూచించారు. 'నాకే ఎందుకు ఇలా జరిగింది?' అని ఆత్మన్యూనతకు గురికాకుండా, జరిగిన విషయాలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన వారితో పంచుకోవాలని చెప్పారు. ధైర్యంగా తమ బాధను బయటపెట్టినప్పుడే ఆ చేదు అనుభవాల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రామ్ చరణ్ 'ఆర్‌సీ 17'పై మరో ప్రచారం.. గుజరాతీ బ్లాక్‌బస్టర్ రీమేక్ అంటూ టాక్స్..!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాపై రోజుకో ఆసక్తికరమైన వార్త తెరపైకి వస్తోంది. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు పూర్తికాగా, విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ మరింత ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ సినిమా కథపై మరో ప్రచారం మొదలైంది. గుజరాతీలో సంచలనం సృష్టించిన 'లాలో' చిత్రానికి ఇది రీమేక్ అంటూ వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలుస్తోంది. 'ఆర్‌సీ 17' ప్రీ లుక్ పోస్టర్ విడుదలైనప్పటి నుంచి సినిమా కథపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పోస్టర్‌లో ఉపయోగించిన రంగులు, చిత్రీకరణ శైలి నేపథ్యంలో ఈ సినిమాలో పౌరాణిక అంశాలు ఉండబోతున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా రామ్ చరణ్ శ్రీకృష్ణుడి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఈ విషయాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా, గుజరాతీలో విడుదలై విజయం సాధించిన 'లాలో' (2025) సినిమాను తెలుగులో రామ్ చరణ్‌తో రీమేక్ చేయబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఈ ప్రాజెక్టే సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆర్‌సీ 17' అని ప్రచారం మొదలైంది. దీంతో అభిమానుల్లోనూ ఆసక్తి పెరిగింది. అయితే ఈ రెండు సినిమాలకు ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది. సుకుమార్ 2024 మార్చిలోనే రామ్ చరణ్‌తో తన తదుపరి సినిమాను ప్రకటించారు. అప్పటి నుంచే ఈ చిత్ర కథపై ఆయన పని చేస్తున్నారు. 'లాలో' విడుదలకు ముందే 'ఆర్‌సీ 17' కథలోని కీలక భాగాన్ని సుకుమార్ సిద్ధం చేసినట్లు సమాచారం. అందువల్ల ఈ సినిమా గుజరాతీ చిత్రానికి రీమేక్ అనే ప్రచారానికి ఆధారం లేదని స్పష్టమవుతోంది. మరోవైపు 'లాలో' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయబోతున్నారనే వార్తలు కూడా వినిపించాయి. అయితే ఆ రీమేక్‌లో రామ్ చరణ్ నటించడం లేదని, మరో హీరో ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో 'ఆర్‌సీ 17'ను 'లాలో' రీమేక్‌గా పేర్కొంటూ వస్తున్న వార్తలకు తెరపడినట్లయింది.



PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040